# వాస్తవం

డిజిటల్ పత్రిక

ఉన్నది ఉన్నట్లుగా

డెయిలీ.కామ్

మంగళవారం
20.01.2026

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి(కె.ఆర్)



మానసాని కృష్ణా రెడ్డి



చదవండి..చదివించండి
నిఖార్సయిన పత్రిక
9618616110
8074124190


# మరక వెనక మర్మం?

జర్నలిజం..విలువలు..కట్టుబాట్ల గురించి ఆంధ్రజ్యోతి ఎండీ వేమూరి రాధాకృష్ణ చక్కగా తన కథనంలో నీతులు చెప్పారు. అయితే ఆ నీతులు తమకు వర్తించవని వేమూరి చాలా సందర్భాల్లో నిరూపించారు.అసలు ఆంధ్రజ్యోతి సంస్థని ఎంతకి కొనుగోలు చేశారు? కొనుగోలు చేసే సమయంలో ఎంత పెట్టుబడి పెట్టారు? అసలు అంత డబ్బు మీదగ్గర ఆరోజుల్లో ఎక్కడ నుంచి వచ్చింది? అసలు ఆంధ్రజ్యోతి పత్రిక ఎలా లాభాల్లోకి వచ్చింది? వస్తే ఎంత లాభాల్లో ఉంది? అసలు పత్రికా రంగంలో లాభాలు వస్తాయా? సైకిల్ మీద తిరిగే వేమూరి రాధాకృష్ణకి వేలకోట్ల సామ్రాజ్యాన్ని ఎలా సృష్టించగలిగారు ? పవర్ ప్రాజెక్టులు ఎలా వచ్చాయి? ఇలా అనేక ప్రశ్నలకు ఇప్పటికీ వేమూరి రాధాకృష్ణ దగ్గర సమాధానం ఉండదు.ఒకప్పుడు కిరోసిన్‌ని దొంగతనంగా అమ్ముకునే వాడినినని,సైకిల్ మీద తిరిగేవాడిననితనే స్వయంగా చెప్పుకున్న వేమూరి రాధాకృష్ణ వేలకోట్ల సంస్థని ఎలా స్థాపించగలిగారు? ఇదంతా నీతిగా, నిజాయితీగా జర్నలిజం చేయడంతోనే సాధ్యమైందా?

- చెప్పడానికే వేమూరి రాధాకృష్ణ నీతులా?
- కార్పోరేట్ మీడియాలకు మోకరిల్లితే అంతే
- గట్టి కౌంటర్ ఇవ్వడంలో రేవంత్ విఫలం
- మీడియాలు,నేతల కొట్లాటలో కాంగ్రెస్ ఔట్?

12లో..



## బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా
# నితిన్ నబీన్



**ఢిల్లీ, జనవరి19:** భారతీయ జనతా పార్టీ చరిత్రలో సరికొత్త అధ్యాయం ప్రారంభం కానుంది. పార్టీ అధ్యక్షుడిగా అత్యంత పిన్న వయస్కుడైన నేత నితిన్ నబీన్ ఎంపికైన సంగతి తెలిసిందే. నూతన జాతీయ అధ్య క్షుడిగా నితిన్ నేడు (మంగళవారం) అధికారికంగా బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ మేరకు ఢిల్లీలో నితిన్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను బీజేపీ నేతలు పరిశీలిస్తున్నారు.బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా నితిన్ ఎంపిక చేయడంతో పార్టీ సంస్థాగత నిర్మాణంతో పాటు ప్రధాని మోదీ మంత్రివర్గంలో నూ భారీ మార్పులు ఉంటాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇదే సమయంలో 2029 సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని.. 55ఏళ్ల లోపు వయసున్న నేతలకు జాతీయ స్థాయిలో కీలక బాధ్యతలు అప్ప గించబోతున్నారనే ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం.. నితిన్ నబీన్ బిహార్ రాష్ట్ర బీజేపీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్నారు.

## ఇంటర్ పరీక్షలకు ఐదు నిమిషాల లేట్ ఎంట్రీ




**హైదరాబాద్, జనవరి 19 :** ఇంటర్ వార్షిక పరీక్షలకు ఆలస్యంగా వచ్చే విద్యార్థులను అనుమతించాలని ఇంటర్ బోర్డు నిర్ణయించింది. ఐదు నిమిషాలు ఆలస్యంగా వచ్చే విద్యార్థులను అనుమతించాలని నిర్ణయం తీసుకున్నది.ఇదే నిబంధన నిరుడు అమలుకాగా, ఈ సారి అమలుచేయను న్నారు. ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు ఇంటర్ వార్షిక (థియరీ) పరీక్షలు జరుగనున్నాయి. 9లక్షలకు పై గా విద్యార్థులు పరీక్ష ఫీజు చెల్లించారు.ఇంటర్ ఇంగ్లిష్ ప్రాక్టికల్స్ ఈ నెల 21, 22 తేదీల్లో నిర్వహించనున్నారు. ఈ నెల 23న ఎథిక్స్ అండ్ హ్యూమన్ వ్యాల్యూస్, 24న ఎన్విరాన్‌మెంటల్ ఎడ్యుకేషన్ పరీక్షలు జరుగబోతున్నాయి. ఇవి ముగిసిన తర్వాత ఫిబ్రవరి 2 నుంచి 21 వరకు ప్రాక్టికల్ పరీక్షలు రానున్నాయి.

# హరీశ్ రావుకు సిట్ నోటీసు

- ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణకు హాజరు కావాలని ఆదేశం
- సీఆర్పీసీ సెక్షన్ 160 కింద అందజేత
- నేటి ఉదయం 11 గంటలకు రావాలంటూ సోమవారం రాత్రి నోటీసు
- నార్సింగ్ నివాసంలో సిబ్బందికి అందజేత
- సిద్దిపేట పర్యటనలో ఉన్న మాజీ మంత్రి హరీశ్‌రావుకు నోటీసు ఇదే తొలిసారి



**హైదరాబాద్, జనవరి 19:**

ఫోన్ ట్యాపింగ్ కేసులో సంచలనం చోటుచేసుకుంది. మాజీ మంత్రి హరీశ్‌రావుకు ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) నోటీసులు జారీ చేసింది. మంగళవారమే (నేడు) జూబ్లీహిల్స్ పోలీసు స్టేషన్లోని సిట్ కార్యాలయంలో విచారణకు హాజరు కావాలని సోమవారం రాత్రి సీఆర్పీఎస్ సెక్షన్ 160 కింద నోటీసు ఇచ్చింది. మంగళవారం ఉదయం 11 గంటలకు అధికారుల ఎదుట హాజరు కావాలని అందులో పేర్కొంది. జూబ్లీహిల్స్ ఏసీపీ పి.వెంకటగిరి ఈ నోటీసులను జారీ చేశారు. 2024 మార్చి పదో తేదీన నమోదైన కేసు క్రైం నంబరు 24 3/2024 ఐపీసీ సెక్షన్ 166, 409, 427, 201, 120(బీ) రెడ్‌విత్ 34.3 ఆఫ్ పీడీపీపీ యాక్ట్ 1984 సెక్షన్ 65, 66, 66(ఎఫ్)(1)(బీ)(2) అండ్? 70 ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ యాక్ట్ కింద పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసు తదుపరి విచారణలో భాగంగా ఈ నోటీసులు జారీ చేస్తున్నట్లు స్పష్టం చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో కొన్ని వాస్తవాలు, ఘటనలపై మీకు అవగాహన ఉందని దర్యాప్తులో తెలిసిందని, దానిపై విచారించాల్సి ఉందని, మంగళవారం ఉదయం 11 గంటలకు జూబ్లీహిల్స్ ఏసీపీ కార్యాలయంలో వ్యక్తిగతంగా విచారణకు హాజరుకావాలని అందులో పేర్కొన్నారు. నిజానికి, హరీశ్ రావు తన సొంత నియోజకవర్గం సిద్దిపేట పర్యటనలో ఉండగా.. నార్సింగిలోని ఆయన నివాసానికి అధికారులు చేరుకున్నారు. ఇంట్లో కుటుంబ సభ్యులు కూడా ఎవరూ లేరు.

ఆదర్శ పాఠశాలలో ఆరవ తరగతి

## ప్రవేశాలకు అడ్మిషన్ పరీక్ష నిర్వహణ

వాస్తవం : భూపాలపల్లి



తెలంగాణ రాష్ట్ర ఆదర్శ పాఠశాల /కళాశాలలో 2026/27ఆరో తరగతి ప్రవేశాలతో పాటు ఏడు నుండి పదవ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్ల భర్తీ కోసం అడ్మిషన్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ మేకల రమేష్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ పరీక్షలకు సంబంధించి ఆన్లైన్లో ఈనెల 28వ తారీకు నుండి ఫిబ్రవరి 28 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు వెల్లడించారు.ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 19వ తారీఖున పరీక్ష సమయము ఆరవ తరగతి కోసం ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు, ఏడు నుండి పదవ తరగతి వారికి మధ్యాహ్నం 2 గంటల నుండి 4 గంటల వరకు పరీక్ష ఉంటుందని తెలిపారు. ఈ అవకాశాన్ని భూపాలపల్లి జిల్లాలో విద్యార్థిని విద్యార్థులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఏ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రాజ్‌కుమార్ తెలియజేశారు.

## దాహం తీర్చని మిషన్ భగీరథ నీళ్లు

### కొత్త పాలకవర్గం పట్టించుకుంటుందా లేదా




వాస్తవం : మాడుగుల

తెలంగాణలోని బిఆరచవతీచస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు మిషన్ భగీరథ పేరుతో త్రాగునీటిని ఇంటింటికి నల్లాల సహాయంతో ప్రతిరోజు క్రమం తప్పకుండా మంచినీరు వచ్చేవని తర్వాత స్పెషల్ ఆఫీసర్ పాలనలో త్రాగునీరుపై దృష్టి పెట్టే వారే లేరని వారానికి ఒకసారి మంచినీళ్లు వస్తే గగనమని నీళ్లు వచ్చిన రెండు బిందెలు సరిగ్గా నిండకముందే ఆగిపోయేవని మాడుగుల మండల పరిధిలోని ఇర్విన్ గ్రామపంచాయతీలో వారానికి ఒక్కసారి కూడా మిషన్ భగీరథ నీళ్లు రావడంలేదని త్రాగునీరు సరైన సమయంలోఅందక వాటర్ ఫిల్టర్ల దగ్గరికి పోవాల్సి వస్తుందని ప్రజలు వాపోతున్నారు ప్రత్యేక అధికారి పాలనలో నీటి కష్టాలు ఇలా ఉండగా కొత్తగా ఎన్నికైన పాలకవర్గాలైన వాటర్ సమస్యపై దృష్టి సారించి రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని నీళ్ల సమస్యని ప్రధాన సమస్య గుర్తించాలని మిషన్ భగీరథ నీళ్లు రోజువారీగా క్రమం తప్పకుండా వచ్చేటట్టు అధికారులపై ఒత్తిడి తేవాలని మండల ప్రజలు వాపోతున్నారు.

### అక్బర్‌పేట భూంపల్లి మండలం శ్రీ కూడవెల్లి రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



దుబ్బాక : వాస్తవం

అక్బర్‌పేట-భూంపల్లి మండలంలోని ప్రసిద్ధ శ్రీ కూడవెల్లి రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని మల్కాజ్‌గిరి మాజీ శాసన సభ్యులు మైనంపల్లి హనుమంతరావు మరియు దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి దర్శించుకున్నారు.ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి,రాష్ట్ర ప్రజల శ్రేయస్సు,శాంతి సమృద్ధి కోసం ప్రార్థనలు చేశారు. ఆలయ అర్చకులు వారికి తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అఖిల భారతీయ జర్నలిస్ట్ ప్రొటెక్షన్ ఫోర్స్

# రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా తాళ్లపల్లి రమేష్ గౌడ్

వాస్తవం : మంచిర్యాల



అఖిల భారతీయ జర్నలిస్ట్ ప్రొటెక్షన్ ఫోర్స్ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మంచిర్యాల జిల్లాకు చెందిన ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్ తాళ్లపల్లి రమేష్ గౌడ్ నియమితులయ్యారు.ఈ మేరకు రాష్ట్రకమిటీ కీలక నిర్ణయం తీసుకుంటూ ఉత్తర్వులు జారీ చేసింది.గత కొన్నేళ్లుగా జర్నలిజం రంగంలో రమేష్ గౌడ్ అందిస్తున్న సేవలను, జర్నలిస్టుల సమస్యలపై ఆయనకున్న అవగాహనను గుర్తించి రాష్ట్ర కమిటీ ఈ బాధ్యతలను అప్పగించింది. జర్నలిస్టుల హక్కుల రక్షణ కోసం,వారి సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని ఈ సందర్భంగా రమేష్ గౌడ్ పేర్కొన్నారు.తన నియామకానికి సహకరించిన జాతీయ,రాష్ట్ర కమిటీ సభ్యులు,మీడియా ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అకాడమీ చైర్మన్, ఇసంపెల్లి వేణు జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ బింగి సుధాకర్,అఖిల భారతీయ జర్నలిస్ట్ ప్రొడక్షన్ ఫోర్స్ రాష్ట్ర చైర్మన్ చుంచు కుమార్,తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పర్కాల సమ్మయ్య గౌడ్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జైపాల్ సింగ్ ,తోటి జర్నలిస్ట్ మిత్రులకు రమే ష్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.

# ఉచిత ప్లాస్టిక్ సర్జరీ శిబిరం సద్వినియోగం చేసుకోవాలి

అఖిల రాజ్ ఫౌండేషన్ కో- ఆర్డినేటర్ పుట్ట రాజు

వాస్తవం : దుబ్బాక




అఖిల రాజ్ ఫౌండేషన్ మరియు ఇతర స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో ప్రముఖ అమెరికా ప్లాస్టిక్ సర్జరీ వైద్యులచే ఉచిత సర్జరీ శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అఖిల రాజ్ ఫౌండేషన్ కో- ఆర్డినేటర్ పుట్ట రాజు, మండల అధ్యక్షులు సొక్కం స్వామి అన్నారు.ఆదివారం రాయపోల్ మండలం కేంద్రంలో అఖిల రాజ్ ఫౌండేషన్ మండల కమిటీని ఎన్నుకొని అనంతరం ఉచిత ప్లాస్టిక్ సర్జరీ గోడపత్రిక విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అఖిల రాజ్ ఫౌండేషన్ మరియు స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో ప్రముఖ అమెరికా ప్లాస్టిక్ సర్జరీ వైద్యుల చేత ఉచిత సర్జరీ శిబిరం జనవరి 26 నుంచి ఫిబ్రవరి 4 వరకు డాక్టర్ ఈశ్వర్ చందర్ చారిటబుల్ హాస్పిటల్,సీతారాం బాగ్,ఓల్డ్ మల్లేపల్లి, హైదరాబాద్ నందు నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ వైద్య శిబిరంలో గ్రహణ మొర్రి, కరెంట్ షాక్,అగ్ని ప్రమాదంలో కాలిన గాయాలు మరియు ఇతర కారణాలతో ఇబ్బంది పడుతున్న వారికి లక్షల ఖరీదైన సర్జరీ ఉచితంగా చేయడం జరుగుతుంది. పూర్తి వివరాల కోసం 9949691182,9908010610 ఫోన్ నంబర్లలో సంప్రదించి పూర్తి వివరాలు తెలుసుకోవచ్చని పేర్కొన్నారు. అంతకుముందు అఖిల రాజ్ ఫౌండేషన్ రాయపోల్ మండలం కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులు సొక్కం స్వామి,ఉపాధ్యక్షులు దాతర్ పల్లి భాస్కర్,బ్యాగరి బాలకృష్ణ,ప్రధాన కార్యదర్శి మంకిడి నాగరాజు,కార్యదర్శి తూర్పు శ్రవణ్ కుమార్,సంయుక్త కార్యదర్శి బయ్యగాని శ్రీకాంత్, ఆర్గనైజర్ బ్యాగర్ నవీన్, కోశాధికారి సొక్కం శ్రీనివాస్, సోషల్ మీడియా ఇంచార్జ్ పుట్ట భాను ప్రసాద్, తలారి చాణక్య, బ్యాగరి భరత్, కార్యవర్గ సభ్యులు పరశురాములు,పంబాల దేవరాజ్, మంకిడి నవీన్,కళ్లెం కిరణ్ కుమార్,తోకల రామకృష్ణ, లింగం,రాంపల్లి సతీష్,శ్రీకాంత్,నాగరాజు,విష్ణు, నర్సింగ రావు లను ఏకగ్రీవ ఎన్నుకున్నారు.

# ముస్తాబైన రాజరాజేశ్వర గుడి

**చోళుల కాలంలో నిర్మించిన ఈ ఆలయానికి సర్వ శక్తులు**

**పూర్వ కాలంలోనే ఎంతో ప్రాచుర్యం పొందిన ఈ ఆలయం**

**కొన్ని సవంత్సరాలుగా నిరాధారణకు ఆలయం**

**నిరాధారణకు గురైన ఆలయానికి పూర్వ వైభవం తెచ్చిన**

**రాజన్న భక్తుడు కరిపే మహేష్**

వాస్తవం : దుబ్బాక





మాఘ అమావాస్యను పురస్కరించుకుని దుబ్బాక మండలం చీకోడ్ గ్రామంలోని రాజరాజేశ్వర ఆలయం సర్వ హంగులతో సర్వం సిద్ధమైంది.చోళుల కాలంలో నిర్మించిన ఈ ఆలయానికి సర్వ శక్తులున్నాయని,కోరిన కోరికలు తీరుతాయని మండల పరిధిలోని కమ్మర్ పల్లి,అచ్చుమాయపల్లి,ఆరేపల్లి,పర్శరామ్ నగర్,పోతారం, గంభీర్‌పూర్,శిలాజీ నగర్,రామక్కపేట, రఘోత్తమపల్లి, గోసాన్‌పల్లి గ్రామాల భక్తుల ప్రగాఢ నమ్మకం.ఉదయం నుంచే స్థానిక పెద్ద చెరువులో పుణ్య స్నానాలు ఆచరించి ఆలయంలోని దేవదేవుడైన రాజన్నను దర్శించుకుని భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.పూర్వ కాలంలోనే ఎంతో ప్రాచుర్యం పొందిన ఈ ఆలయం గత కొన్ని సవంత్సరాలుగా నిరాధారణకు గురైంది.నిరాధారణకు గురైన ఆలయానికి పూర్వ వైభవం తీసుకురావాలనే ప్రధాన ఉద్దేశంతో రాజన్న భక్తుడైన కమ్మర్ పల్లి గ్రామానికి చెందిన కరిపే మహేశ్ ఆలయ పునరుద్ధరణకు పూనుకున్నాడు.మహేశ్ స్వంత ఖర్చులతో ఆలయం చుట్టూ ఉన్న చెట్లు చేమలను తొలగించి శుభ్రం చేయించాడు. ఆలయానికి రంగులు వేయించాడు. ఆలయంలో ఎలక్ట్రిషన్ సరి చేయించాడు.ఆలయం, ఆలయ ఆవరణలో విద్యుత్ దీపాలను అలంకరించి ఆలయ పరిసరాలను జిగేల్ అనిపించాడు. వేద పండితులతో నిత్య పూజలు అందుంటున్న స్వామి వారికి మైక్ సెట్ ఇప్పించాడు. ధూపదీప నైవేద్యాలైన భక్తులకు సరిపోను పూజా సామాగ్రి, పులిహోర సామాన్లు ఇప్పించి తన రాజన్న భక్తిని చాటుకున్నాడు. సకల సౌకర్యాలు కల్పించిన భకుడు మహేశ్ కుటుంబాన్ని ఆయురారోగ్యాలతో చల్లగా చూడాలని ఆ రాజరాజేశ్వర స్వామిని వేడుకుందాం.ఆలయంలో ఏర్పాటు చేసిన సౌకర్యాలను చూసిన భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రజాపాలనలో పురపాలిక దుస్థితి అధ్వాన్నం

**పారిశుద్ధ్య పనులు సైతం చేయించలేని అసమర్థత**

**మాజీ మంత్రి డీఎస్ రెడ్యా నాయక్**

**అందుబాటులో ఉంటే అవస్థలు తెలిసేది**

**వాస్తవం : మరిపెడ**



నియోజక వర్గంలో మేజర్ గ్రామ పంచాయతీలుగా ఉన్న దోర్నకల్,మరిపెడలను పురపాలక కేంద్రాలుగా అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ఒప్పించి ఏర్పాటు చేశాని.రూ కోట్లుమంజూరి చేయించి సుస్థిర ప్రగతి పనులు చూపించినట్లు మాజీ మంత్రి డీఎస్ రెడ్యా నాయక్ స్పష్టం చేశారు.సోమవారం దోర్నకల్ నియోజక వర్గ కేంద్రమైన మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని పలు వార్డుల్లో విస్తృతంగా పర్యటించారు. అనంతరం బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఉప్పల నాగేశ్వర రావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన జిల్లా గ్రంథాలయం మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్ రావుతో కలిసి హాజరయ్యారు. అనంతరం మాట్లాడుతూ విజ్ఞత కలిగిన ప్రజలు అందుబాటులో ఉండేది ఎవరు అభివృద్ధి చేసేది ఎవరో ఆలోచన చేయాలని విజ్ఞప్తి చేశారు. గత ఐదేళ్ల కాలంలో మరిపెడ మున్సిపల్ కేంద్రంలో నిత్యం పరిశుద్ధ్య పనులు నిర్వహించి దుర్గంధం లేకుండా చర్యలు తీసుకున్నామని దోమల నివారణ తో ప్రజలు సీజనల్ వ్యాధులకు గురి కాకుండా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ప్రజా పాలన వచ్చిన గత రెండేళ్ల కాలంలో కాలనీల్లో సైడ్ డ్రైనేజీ పూడికతీత ను నోచుకోవడం లేదన్నారు. నిత్యం జనవర్ద కంగా ఉండే రామ విలాస్ వీధి ఎంత దుర్గంధంగా మారిందో చూస్తే బాధ కలుగుతుందని విచారం వ్యక్తం చేశారు. పట్టణ ప్రగతి లో భాగంగా స్థానికంగా నర్సరీల ఏర్పాటు, ప్రకృతి వనం, కాలనీల హరితమయం, జాతీయ రహదారి పొడవున కాంతులీనే విద్యుత్ దీపాలు ఏర్పాటు చేశామని నేటి ప్రజాపాలనలో నెలకొన్న అసమర్థత పనితీరు ప్రజలు పరిశీలన చేయాలని కోరారు. అందుబాటు లో ఉంటే సమస్యలు తెలుస్తాయని అప్ అండ్ డౌన్ చేసే నాయకులకు కనీసం పరిశుద్ధ్య సమస్యలు సైతం పట్టడం లేదన్నారు.పురపాలకలో మరోసారి బీ ఆర్ ఎస్ బలపరిచిన అభ్యర్థులు ఆదరించి గెలిపించాలని మన పాలన పరాయి పరం కావద్దని రెడ్యా నాయక్ కోరారు. కార్యక్రమంలో మాజీ ఓడీసీ ఎంఎస్ కుడితి మహేందర్ రెడ్డి, గుగులోతు వెంకన్న, జిల్లా నాయకులు గుగులోతు రాంబాబు, తేజవతు రవీంద్ర నాయక్,ఉగ్గంపల్లి సర్పంచ్ ఆయుబ్ పాషా,బోడ రూప్ల నాయక్,పానుగోతు వెంకన్న,జాతోతు బాలాజీ,దిగజర్ల శ్రీనివాస్,సయ్యద్ లతీఫ్,మాక్సుద్,బయ్యా చిన బిక్షం, ఉపేందర్,ఉప్పల సతీష్,మాచర్ల భద్రయ్య, పరశురాములు, మీరా హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలి



**వాస్తవం : జగదేవపూర్**

ఉపాధి పనులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఈ జీ ఎస్ టీఏ సంతోష్ అన్నారు.సోమవారం జగదేవపూర్ మండలం తిగుల్ గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద మట్టి నిర్మాణ పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం ద్వారా రైతులు పొలాలకు వెళ్లేందుకు మట్టి రోడ్డు నిర్మాణ పనులకు అవకాశం ఉందన్నారు. గ్రామంలోని ఆయా పొలాలకు వెళ్లే రైతులు దారులను బాగు చేసుకునేందుకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కూలీలకు పని కల్పించడంతో పాటు గ్రామంలో రైతులకు దారులకు ఇబ్బందులు తొలగుతాయన్నారు.కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి,ఎఫ్ ఏ పార్వతి,పీ ఏ సీ ఎస్ మాజీ డైరెక్టర్ భూమయ్య,మాజీ సర్పంచ్ ఎల్లయ్య,నాయకులు అశోక్,ఎల్లారెడ్డి,చంద్రశేఖర్ రెడ్డి,అంజిరెడ్డి, కర్ణాకర్ రెడ్డి,పరశురామ్,మహేందర్ రెడ్డి,లింగం,జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

**రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు మోత్కూర్లో**

## నల్ల బ్యాడ్జీలతో నిరసన

**జనరల్ సీట్లలో గెలిచేది బీసీలే అగ్రకులాలకు**

**చుక్కలు పక్కా బీసీ జేఏసీ మోత్కూర్**

**వాస్తవం :మోత్కూర్**



ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ స్థానిక సం స్థల్లో 42% పర్సెంట్ రిజర్వేషన్ వచ్చేవరకు ఎన్నికలు నిర్వహించనని హామీ ఇచ్చినారెడ్డి ప్రభుత్వం ఉన్న రిజర్వేషన్ కాస్త తగ్గించి మా బీసీలకు తీవ్రమైన అన్యాయం చేస్తున్నటువంటి రెడ్డి ప్రభుత్వం ఆటలు ఇక సాగనివ్వమని వివిధ రాజకీయ పార్టీలో ఉన్నటువంటి బీ సీ నాయకుల భుజం పై చెయ్యేసి జనరల్ ఓసీలదే అని చెప్పుకునే రోజులు మారుస్తామని మీకు దమ్ముంటే జనరల్ సీట్లలో బీసీలకు బి ఫామ్ చేయించి బీసీల మీద నిజమైన ప్రేమ చూయించుకోవాలని డిమాండ్ చేశారు. కల్లబొల్లి మాటలు నమ్మడానికి బీసీలు ఇక్కడ సిద్ధంగా లేరని జనరల్ సీట్లలో కచ్చితంగా బీసీలకే పోటీ చేసి గెలుస్తామని ఆర్టికల్ 18 ప్రకారం మీ వారసత్వ బిరుదులు తేశీ పుతామని బీసీ నాయకులు సవా ల్ చేశారుఈ కార్యక్రమంలోకలిమెలనరసయ్య జంగ శీను భయాన్ని పిచ్చయ్య ఎడ్ల నరేష్ పోన్నెబోయిన రమేష్ పోచం సోమయ్య గజ్జి మల్లేష్ తిరుమలేష్ ఆనం దాస్ విద్యాసాగర్ మొరిగాల శీను అన్నపు సత్యనారాయణ ప్రభాకర్ టైలర్ శీను బుర్ర వెంకన్న తదితరులు పాల్గొన్నారు

# ఎస్సీ స్టడీ సర్కిల్ ఫౌండేషన్ కోర్సును సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**కరపత్రాల ఆవిష్కరణ**

**వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)**



తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డు కులాల స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో నిర్వహించే 2025-26 సంవత్సరానికి ఐదు (5) నెలల ఫౌండేషన్ కోర్సును సద్వినియోగం చేసుకోవాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు.తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డు కులాల స్టడీ సర్కిల్ ఫౌండేషన్ కోర్సు కరపత్రాలను జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ. రాష్ట్ర షెడ్యూల్డు కులాల స్టడీ సర్కిల్, రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో నిర్వహించే 2025-26 సంవత్సరానికి ఐదు (5) నెలల ఫౌండేషన్ కోర్సును (రాష్ట్రస్థాయి అన్ని పోటీ పరీక్షలతో పాటుగా, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల కొరకు బ్యాంకింగ్, ఆర్.ఆర్ బీ, ఎస్.ఎస్.సీ అన్ని ఇతర పోటీ పరీక్షలు), భోజన వసతి సౌకర్యాలతో పాటు స్టడీ మెటీరియల్స్ అందిస్తున్నట్లు తెలిపారు.జిల్లాకు చెందిన అర్హులైన ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీ,దివ్యాంగ స్త్రీ, పురుష అభ్యర్థులు ఆన్ లైన్‌లో http://tsstudycircle.co.in ఈ నెల 30-01-2026 వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.అన్ని వర్గాల అభ్యర్థులు కనీసం ఏదైనా జనరల్ లేదా ప్రొఫెషనల్ కోర్సులలో డిగ్రీ పూర్తి చేసిన వారై ఉండాలని, వార్షిక ఆదాయం మూడు లక్షలలోపు ఉండాలని తెలిపారు. కళాశాలల్లో అడ్మిషన్ కలిగి,చదువు కొనసాగిస్తున్న వారు,ప్రభుత్వ ఉద్యోగంలో ఉన్నవారు గాని దరఖాస్తు చేసుకోవద్దని స్పష్టం చేశారు. ప్రవేశ పరీక్ష 08-02-2026 రోజున నిర్ణీత సెంటర్ నందు ఆఫ్ లైన్ ద్వారా ఉ.11.00 గం. నుండి మ.1.00 గంటల వరకు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ప్రవేశ పరీక్షలో అర్హత సాధించిన వంద మంది అభ్యర్థులకు తేది:20-02-2026 నుంచి 19-07-2026 వరకు ఉచిత రెసిడెన్షియల్ కోచింగ్ ఇస్తా తెలిపారు.ఇతర వివరాలకు డైరెక్టర్ స్టడీ సర్కిల్ ఫోన్ నెంబర్ 83413 87700లో సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ గద్దం నగేష్,జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి రవీందర్ రెడ్డి, ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలను సకాలంలో పరిష్కరించాలి

**జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**109 దరఖాస్తులు స్వీకరణ**

**వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)**

ప్రజావాణి అర్జీలను సకాలంలో పరిష్కరించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించారు. మొత్తం దరఖాస్తులు 109 వచ్చాయని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు.వాటిని సంబంధిత అధికారులకు అందించి,నిర్ణిత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు.పరిహారం చెక్కు అందించిన జిల్లా ఇంచార్జి కలెక్టర్‌సెర్ప్‌లో సీసీగా విధులు నిర్వర్తిస్తూ మరణించిన ఉద్యోగి కుటుంబానికి జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పరిహారం చెక్కును అందజేశారు.ఇల్లంతకుంట మండలంలో సెర్ప్ లో సీసీ సదయ్య మరణించగా,జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఇంచార్జి కలెక్టర్ స్త్రీనిధి ద్వారా రూ.లక్ష 50 వేల పరిహారం చెక్కును సదయ్య భార్య మంద సరళకు ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ అందజేశారు.ఈ కార్యక్రమంలో గద్దం నగేష్,సిరిసిల్ల,వేములవాడ ఆర్డీఓలు వెంకటేశ్వర్లు,రాధాభాయ్,డీఆర్ డిఓ గీత,అదనపు డీఆర్ డీఏ శ్రీనివాస్,స్త్రీనిధి భూ కైలాస్, తదితరులు పాల్గొన్నారు.



# కొండపోచమ్మా..దీవించమ్మా

## ఘనంగా జాతర ప్రారంభం
## తరలివచ్చిన వేలాది భక్తులు
## కొమురవెల్లి నుంచి నేరుగా కొండపోచమ్మకు







**వాస్తవం : జగదేవపూర్**

మండలంలోని తిగుల్ నర్సాపూర్ గ్రామ సమీపంలోగల కొండపోచమ్మ జాతర సోమవారం ఘనంగా ప్రారంభమైంది. వేలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.దీంతో ఆలయ ప్రాంగణ ఆలయప్రాంగణమంతా భక్తులతో నిండిపోయింది.

**కొండపోచమ్మకు తరలివస్తున్న భక్తులు..!**

కొండపోచమ్మకు వచ్చే భక్తులు కొత్త కుండల్లో నైవేద్యం వండి బోనాన్ని తయారు చేశారు.అనంతరం మహిళలు బోనాలను ఎత్తుకొని దప్పు చప్పుళ్ల మధ్య నృత్యం చేస్తూ అమ్మవారికి సమర్పించారు.అలాగే తల్లి పోచమ్మకి వడిబియ్యం పోయడానికి భక్తులు పోటీ పడ్డారు.పోతరాజుల నృత్యాలతో ఆలయం ప్రాంగణం జనసంద్రంగా మారింది. పోలీసులు దగ్గర ఉండి ఎలాంటి సమస్యలు తలెత్తకుండా తగుజాగ్రత్తలు తీసుకున్నారు.సిఐ రవిరాజ్,ఎస్ ఐ కృష్ణారెడ్డిలు భక్తులకు సమస్యలు లేకుండాట్రాఫిక్‌ను పరిశీలించారు.

**కొమురవెల్లి టు కొండపోచమ్మ..**

భక్తులు కొమురవెల్లి నుంచి భారీ వాహనాలతో కొండపోచమ్మకు బయలు చేరారు.మధ్యాహ్నం నుంచి బారులు తీరడంతో రహదారి అంతా వాహనాలతో కిక్కిరిసిపోయింది. మల్లన్న ఆలయం వద్ద పెద్ద పట్నం, అగ్ని గుండాలను పూర్తి చేసుకుని భక్తులు వాహనాల్లో సాయంత్రం కొండ పోచమ్మకు తరలివచ్చారు.

**యాదవ్ సంఘం ఆధ్వర్యంలో..!**

హైదరాబాద్ యాదవ సంఘం అధ్యక్షుడు సాయి యాదవ్ ఆధ్వర్యంలో ఆలయం వద్ద ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమాన్ని జూబ్లీహిల్స్ ఏమ్మెల్యే నవీన్ యాదవ్ ప్రారంభించాడు. సాయి యాదవ్ ఆధ్వర్యంలో మహాచండి యాగం నిర్వహించారు.ఏమ్మెల్యే నవీన్ యాదవ్ కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకున్నారు.ఆలయ అర్చకులు వారికి స్వాగతం పలికి శాలువా కప్పి సన్మానం చేశారు.కార్యక్రమంలో సర్పంచ్ సంధ్య శ్రీనివాస్,మాజీ సర్పంచ్ రజిత రమేశ్, ఈఓ రవికుమార్,ఆలయ సిబ్బంది మహేందర్ రెడ్డి, కనకయ్య, సుధాకర్, చిన్నా, అంజి, చందు తదితరులు పాల్గొన్నారు.

## గడువులోగా గ్రామపంచాయతీ ఎన్నికల ఖర్చుల వివరాలు అందించండి

**ఎంపీడీఓ బద్రి శైలజారాణి**

**వాస్తవం : రామగిరి**



రామగిరి మండలంలో గ్రామపంచాయతీ ఎన్నికలు-2025 నందు పోటీ చేసిన సర్పంచ్ అభ్యర్థులు,వార్డు సభ్యులు అందరూ కూడా విధిగా ఎన్నికల ఖర్చుల వివరాలు తేదీ 23.01.2026 లోగా సమర్పించవలనని ఎంపీడీఓ బద్రి శైలజారాణి కోరారు.సోమవారం రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీ రికార్డులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 5000 జనాభా కంటే అధికంగా ఉన్న గ్రామ పంచాయతీల సర్పంచ్ అభ్యర్థులు రూ.2.5 లక్షల వరకు,వార్డు సభ్యులు రూ.50 వేల వరకు,అలాగే ఐదు వేల కంటే తక్కువ జనాభా కలిగిన సర్పంచ్ అభ్యర్థులు రూ.1.5 లక్షల వరకు,వార్డు సభ్యులు రూ.30 వేల వరకు ఖర్చు చేయుటకు అవకాశం కలదు.నామినేషన్ వేసిన తేదీ నుండి ఎన్నికల ఫలితాలు ముగిసే వరకు ఖర్చుల వివరములు తెలియజేయాల్సి ఉండాలి.ఒకవేళ ఎవరైనా ఖర్చుల వివరములు సమర్పించరో వారు భవిష్యత్తులో జరగబోయే ఎన్నికలలో పోటీ చేయుటకు అనర్హులుగా ప్రకటించబడతారు.కాబట్టి అందరూ విధిగా ఎన్నికల ఖర్చుల వివరములను అందించుటకు కోరనైనది.ఎవరికైనా ఇంకా ఏమైనా సందేహాలు ఉన్నట్లయితే రామగిరి సహాయ ఎన్నికల ఖర్చుల అధికారిని సంప్రదించగలరు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పల్లె ప్రతిమాపివి రావు, ఎంపీఓ ఇట్టవేన మౌనిక,పంచాయతీరాజ్ ఏ.ఈ వరలక్ష్మీ,పంచాయతీ సెక్రటరీ గంగుల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందచేత



**వాస్తవం : తిరుమలగిరి**

గుండె నొప్పితో బాధపడుతున్న సాంస్కృతిక సారధి కళాకారుడు పల్లెల రాము గుండెనొప్పితో సూర్యాపేట హాస్పటల్లో వైద్యం చేయించుకుంటున్న విషయం తెలియజేయగానే తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ రాముకు వైద్య ఖర్చుల నిమిత్తం పది వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. తన ఆరోగ్య పరిస్థితి బాగాలేదని తెలియగానే ఆర్థిక సహాయం చేసిన మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ కు కృతజ్ఞతలు తెలియజేసిన పల్లెల రాము.

# భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రం

**వాస్తవం : మోత్కూర్**

మోత్కూర్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో అధ్యక్షురాలు చాడ మంజులారెడ్డి పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ఎమ్మార్వోకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది 650 ఇండ్లు మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలో సాయిబాబా కాలనీ ఏరియా.ఇందిరానగర్.గాంధీనగర్ రాజన్న గూడెం. వడ్డెర కాలనీ.కొండాపురం జామ చెట్ల భాయ్ నిరుపేద మధ్యతరగతి కుటుంబాల బ్లాక్లిస్టులో పెట్టడం జరిగింది తమ సొంత పట్టా భూములలో కూడా ఇల్లు కట్టుకున్న వారిని ప్రైవేటు వ్యక్తుల దగ్గర నుంచి కొనుగోలు చేసి నటువంటి భూములు ప్రభుత్వ భూములు కానప్పటికీ పట్టాదారి దగ్గర నుండి కొనుగోలు చేసిన భూములను సైతం బ్లాక్ లిస్ట్ లో పెట్టడం జరిగింది ఇన్ని రోజులు ఉద్యమిస్తున్న కనీసం ప్రభుత్వ నుండి ఎటువంటి స్పందన కరువైంది ప్రభుత్వం దిగురాకుంటే బాధితుల పక్షాన భారతీయ జనతా పార్టీ ఉద్యమం చేస్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు మున్సిపల్ ఎన్నికల్లో ప్రభుత్వం మూల్యం చెల్లించుకుంటుందని ఈ సందర్భంగా హెచ్చరించారు ఈ కార్యక్రమానికి మాజీ రైల్వే బోర్డు మెంబర్ కొనతం నాగార్జున రెడ్డి జిల్లా నాయకులు గౌరు శ్రీనివాస్ గుప్తా. పోచం సోమయ్య ఎడ్ల రాము.పట్టణ ఉపాధ్యక్షులు కందుకూరి ప్రకాష్.ఆరే శ్రీనివాస్ పట్టణ ప్రధాన కార్యదర్శి అన్నపు సత్యనారాయణ.చేకూరి మల్లేష్ వీ.తిరుమలేష్.తీగల శ్రీధర్ గౌడ్ బీసుమధు.వనం రేణుక. వంగాల శ్రీనివాస్. బద్దం మహేందర్ రెడ్డి. బసవ శివ తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యోగులకు క్వార్టర్ల కేటాయింపు కొరకు కౌన్సిలింగ్



వాస్తవం : రామగిరి

రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ ఎస్.మధు సూదన్ ఆదేశాల మేరకు రామగుండం-3,అడ్రియాల ప్రాజెక్టు ఏరియాలలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల కు సెంటినరీ కాలనీలో గల క్వార్టర్ల కేటాయింపు కొర కు సోమవారం నాడు సెక్యూరిటీ కార్యాలయ ఆవరణ లో క్వార్టర్ల కేటాయింపు కౌన్సిలింగ్ నిర్వహించడం జరి గింది.మొత్తము 183 ఖాళీ క్వార్టర్లు ఉండగా,మెడికల్ ,ఫ్రెష్ అలాట్మెంట్,చేంజ్ ఆఫ్ క్వార్టర్ల కొరకు 58 మం ది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోగా,23 మంది ఉద్యోగు లు హాజరై,20 మంది క్వార్టర్లను ఎంపిక చేసుకున్నారు. వారికి త్వరలోనే క్వార్టర్ల కేటాయింపు పత్రాలు ఇస్తామని ఇంచార్జ్ జి.యం ఎస్టేటు జి.యం యం.రామ్మోహన్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గుర్తింపు,ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్ర రెడ్డి,బెల్లం శ్రీ నివాస్, ఇంచార్జ్ పర్సనల్ విభాగాధిపతి వి.సునీల్ ప్రసాద్, మెడికల్ సూపరిండెంట్ డాక్టర్ కళ్యాణ్ చక్రవ ర్తి, సివిల్ విభాగం అధికారి దుర్గం శ్రీనివాస్,ఎస్టేట్స్ విభాగం అధికారి మణిదీప్ రెడ్డి,క్వార్టర్ల విభాగం సిబ్బం ది మహేందర్,దాసు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ ప్రజల ఆధ్వర్యంలో

# అంగరంగ వైభవంగా శ్రీనివాసుని కళ్యాణం

వాస్తవం : గజ్వేల్ ఆర్ సి

సిద్దిపేట జిల్లా గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధి లోని 8వ వార్డు, ఆరచవతీతీచండచవతీతీచర్ కాలనీ పల్లెపహాడ్ గ్రామంలో ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నట్లు మాఘ అమావాస్య సందర్భంగా ఆదివారం రాత్రి శ్రీ అ లివేలు మంగ పద్మావతి సమేత వేంకటేశ్వర స్వామి కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు.గ్రా మంలోని గ్రామస్తులు,స్థానిక పెద్దలు,యువకుల సమక్షం లో ఆలయ ప్రధాన అర్చకులు తిరునగరి చక్రపాణి నే తృత్వంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఉత్సవ విగ్రహా లను గ్రామ వీధులలో ఊరేగించి వేంకటేశ్వర సుదర్శన మూలమంత్ర ఆవాహనం,పూర్ణాహుతి క్రతువును నిర్వ హించారు. అనంతరం అలంకరించిన వేదికపై శ్రీవేంక టేశ్వర స్వామి,పద్మావతి,అలివేలు మంగా దేవిల ఉత్సవ విగ్రహాలను ఆసీనులనుగావించి వేదమంత్రాల మధ్య పంపచామృతాలతో అభిషేకించారు.మంగళ వాయిద్యా లు,భక్తుల జయజయ ధ్వనాల హోరు మధ్య వైష్ణవ సాం ప్రదాయంతో పద్మావతి అలివేలు మంగ సహిత శ్రీవేం



కటేశ్వర స్వామి కళ్యాణోత్సవాన్ని మంగళగిరి అనంత కృష్ణ, మంగళగిరి కొండల్, తిరునగరి సత్యనారాయణ, లింబాద్రిల వేద మంత్రాల మధ్య కళ్యాణ ఘట్టాన్ని వైభ వంగా నిర్వహించారు. స్వామి వారి కళ్యాణాన్ని తదితర దృశ్యాలు గ్రామంలోని ప్రజలను, భక్తులను కనివిందు చేశాయి. విశేష సంఖ్యలో తరలివచ్చిన భక్తులకు తీర్థప్ర సాద వితరణ తో పాటు గ్రామస్తులకు పెద్ద ఎత్తున అ న్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమం లో గ్రామ ప్రజలు, గ్రామపెద్దలు,యువతి,యువకులు,చి న్న పిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మరిపెడలో స్క్రీనింగ్ క్యాంప్



వాస్తవం : మరిపెడ

మహబూబాబాద్ జిల్లా మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎల్ సి డి సి సర్వే నిర్వహించారు. సర్వే లో భాగంగా లెప్రసీ అనుమానిత వ్యక్తులను ముప్ప యి మందిని గుర్తించామని మరిపెడ వైద్యాధికారి రవి తెలిపారు.సోమవారం స్క్రీనింగు క్యాంప్‌లో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రవితో కలిసి వనాకర్ రెడ్డి డిప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్, పరీక్షలు నిర్వహించారు. ఈ స్క్రీనిశీగు క్యాంప్ లో రెండు లెప్రసీ కేసులను గు ర్తించి ఎండిటి బహుళ ఔషధ చికిత్స అందించారు. ఈ కార్యక్రమంలో సి హెచ్ ఓ కుసుమ విద్యాసా గర్,సూపర్ వైజర్ సత్యనారాయణ చార్యులు,ఆశా కా ర్యకర్తలు,ఏ ఎన్? ఎంలు తదితరులు పాల్గొన్నారు.

## క్యాతనపల్లి మున్సిపాలిటి పరిధిలో

# ఇందిరా మహిళా శక్తి సంబరాలు

**స్వయం సహాయక మహిళ సంఘాల మహిళలకు 1.71కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలను అందజేసిన రాష్ట్ర కార్మిక గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి**



వాస్తవం : రామకృష్ణాపూర్ టౌన్

మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ,మహిళల ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందించేలా మహిళ స్వ యం సహాయ సంఘాల మహిళల అభివృద్ధి కోసం వడ్డీ లేని రుణాలు,పెట్రోల్ బంక్‌లకు కల్పిస్తున్నాం. ఎమ్మెల్యేగా గెలుపొందిన తర్వాత క్యాతనపల్లి మున్సి పల్ లో 35 కోట్లతో సీసీరోడ్లు,డ్రైనేజీ నిర్మాణ పనులు జరుగుతున్నాయి.గత బిఆర్ఎస్ 10 ఏండ్ల పాలనలో గ్రామాలు పట్టణాల్లో ఏమి అభివృద్ధి చేయలే దు.కేవ లం కమీషన్ల కోసమే ప్రాజెక్టులు చేపట్టారు.క్యా తన పల్లిలో 16 వందల కొత్త రేషన్ కార్డులు జారీ చే శాం.క్యాతనపల్లి మున్సిపాలిటీలో అర్హులైన పేదలకు 150 ఇందిరమ్మ ఇండ్లు కేటాయిస్తాం అని తెలిపారు.

# ఘనంగా పూర్వ 1992-93 విద్యార్థుల సమ్మేళనం

వాస్తవం మరిపెడ

జడ్పీహెచ్ఎస్ ఎల్లంపేట 92-93 బ్యాచ్‌కి చెందిన పూర్వ విద్యార్థులు మేడారంలో వారి ఆత్మీయ సమ్మేళ నం నిర్వహించారు. 32 సంవత్సరాల తర్వాత కలు సుకోవడం ఎంతో ఆనందం ఇచ్చిందని ఒకరినొకరు ఆప్యాయతతో పలకరించుకుని కన్నీటి పర్యంతమయ్యా రు. ఈ క్రమంలో వారి క్లాస్మేట్ సర్పంచ్ అభ్యర్థిగా గెలుపొందిన జరుపుల కాలు నాయక్, మరియు వారి క్లాస్మేట్ గండి.పరమేశ్వర్ మాతృమూర్తి ఎల్లంపేట స ర్పంచ్‌గాఎన్నికైన గండి.రాధమ్మను, ఘనంగా సన్మా నించారు. ఈ సందర్భంగా వరవీరా ఫౌండేషన్ చైర్మన్ మక్కా అంజన్ గౌడ్,ఎలక్ట్రిసిటీ డిఈ కంచనపల్లి ఉపేం దర్,జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కల్చరల్ సెక్రటరీ లింగంప ల్లి దయానంద్, గండి సంధ్యారాణి, దుండి వీరన్న మా ట్లాడుతూ బాల్య తండా ఎల్లంపేట గ్రామపంచాయతీ లను ఆదర్శ గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్దాలని, రాజ కీయాలకతీతంగా పరిపాలన కొనసాగించాలని వారిని




కోరారు.ఇటీవల ప్రగతి సాధించిన వారి క్లాస్మేట్ కు టుంబ సభ్యులైన టి సుజాత ఉపాధ్యాయులుగా, పోడేటి నవ్య డాక్టర్ గా, కంచనపల్లి డాక్టర్‌గా స్వేచ్ఛ పగిండ్ల గగన సింధు,నందిత రూపిని , జరుపుల సంగీత,గండి మనోజ్, పన్నెపూర్తి సాయి లు సాఫ్ట్వేర్ ఇంజనీర్లుగా, ఉర్లకొండ సంధ్య ఆరోగ్య విభాగంలో, గండి నవనీత్ పత్రికా రంగంలో , ప్రతాపని భాను ప్రకాష్ బ్యాంకింగ్ లో ప్రతిభ కనబరుస్తున్న సందర్భంగా వారినిఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వారి క్లాస్మేట్స్ మాజీ సర్పంచ్ అజ్మీరా హోలీ,గండిఅశోక్,గండి శోభన్, పగిం డ్ల లక్ష్మయ్య, పోడేటి వెంకన్న, భూక్య బావ్ సింగ్ బానో తు జగన్, ఉర్లు గొండ వెంకన్న,ఉర్లగగొండ శోభన్, పొన్నెపూర్తి మల్లయ్య బానోతు లక్ష్మణ్ కుందనపల్లి మో హన్ రావు, భూక్య శ్రీరాములు, గండి రవీందర్, బానో త హాలు, జయమ్మ, చిన్ని, పద్మ లక్ష్మి,అలివేలు, గోవిం దమ్మ కనకతార, తదితరులు పాల్గొన్నారు.

# కాసాల గ్రామ పంచాయతీలో గ్రామ సభ నిర్వహణ

హత్నూర : వాస్తవం

సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం కాసాల గ్రామంలో సోమవారం రోజున సర్పంచ్ వెంకటేష్ అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. ఈ యొక్క గ్రామసభలో గ్రామ సమస్యల గురించి మాట్లాడడం జరిగింది. ముఖ్యంగా కాసాల గ్రామంలో గల తాగునీరు రోడ్లు మోరీల సీట్ లైట్లు సమస్యలపై మాట్లాడడం జరిగిందని త్వరలోనే సమస్యల పరిష్కారానికి పనులు మొదలు పెడతామని తీర్మానం వ్రాయడం జరిగిందన్నారు.సర్పంచ్ వెంకటేష్ మాట్లాడుతూ...గ్రామం ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దామని అన్నారు. గ్రామంలో ఉన్న సమస్యల పైన వార్డ్ మెంబర్లతో సమన్వయంతో మాట్లాడి ముఖ్యంగా ఎక్కడైతే సమస్యలు ఉంటాయో ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూస్తానని ఆయన అన్నారు. అలాగే కాసాల 12వ వార్డు అభివృద్ధికి నోచుకోలేదని ఇప్పుడు అందరం కలిసికట్టుగా అభివృద్ధి చేసుకుందామని ఆయన అన్నారు. ముఖ్యంగా ఆదాయం 12వ వార్డులో ఉంది కాబట్టి త్తె బజార్ అతి తొందరలోనే వేలంపాట వేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకటేష్ ఉప సర్పంచ్ కిష్టయ్య పంచాయతీ కార్యదర్శి స్వప్న కారోబార్ సురేష్ వార్డు సభ్యులు ప్రతాప్, కృష్ణ గౌడ్, పాముల సాగర్, నాగేష్, సులోచన, కోర ప్రమీల, రావులకోరి మహేశ్వరి, చెల్మెటిఅనిత, తదితరులు వార్డు సభ్యులు పంచాయతీ సిబ్బందిలు గ్రామ ప్రజలు యువకులు తదితరులు పాల్గొన్నారు.



## జై భీమ్ యువజన సంఘం

# అధ్యక్షులుగా మహేష్

వాస్తవం : తిరుమలగిరి



తాటిపాముల గ్రామంలో జై భీమ్ యువజన సంఘం కమిటీని గ్రామ యువత ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా తాటిపాముల మహేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా బందెల ప్రశాంత్,తాటిపాముల దానియల్,ప్రధాన కార్యదర్శిగా తాటిపాముల నరేష్, క్రీడా కార్యదర్శిగా తాటిపాముల సిద్ధు, కోశాధికారిగా చెవిటి వినోద్ కుమార్,ముఖ్య సలహాదారులు తాటిపాముల రవి,బాకీ రమేష్,ఎర్ర సుధాకర్,చెవిటి జాషువా, ఇటికాల శేఖర్,తాటిపాముల శ్రీను,పొట్టి విజయ్, చీటూరి సంజయ్ తదితరులు ఎన్నికయ్యారు.

# రాష్ట్ర ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని వైద్య శిబిరాల ఏర్పాటు

వాస్తవం : చిగురుమామిడి

గ్రామాలలో ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం,వైద్య ఆరోగ్య శాఖ ద్వారా వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తుందని సర్పంచ్ గుల్ల రజిత తెలిపారు.సోమవారం చిగురుమామిడి మండలంలోని నవాబుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చిగురుమామిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుళ్ళ రజిత, ఉప సర్పంచ్ ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవతో గ్రామాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడంహర్షణీయమన్నారు.గ్రామాల ప్రజలు ఈ వైద్య సేవలు వినియోగించుకోవాలన్నారు.గ్రామాలలో ఉండే రైతులు వ్యవసాయ కూలీలు తినే తిండిలో పోషకాహారం లోపంతో వివిధ రోగాల భారిన పడుతున్నారని అందుకే వాటిని గుర్తించి వైద్య శిబిరాల ద్వారా ముందస్తుగా వైద్య సేవలను అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుని వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నందుకు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ వైద్య శిబిరంలో 130 మందికి వివిధ రకాల వైద్య పరీక్షలు చేశామని నవాబుపేట పల్లె దవాఖాన వైద్యాధికారిని డాక్టర్ లక్ష్మీ ప్రసన్న తెలిపారు.బిపి,షుగర్ కు సంబందించిన వివిధ రకాల రక్త పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశామన్నారు. మహిళలకు ప్రత్యేక ఓపీ చూశారు.మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హోమియోపతి వైద్య సేవలు కూడా ప్రతిరోజు అందుబాటులో ఉన్నాయని మండల ప్రజలు చర్మ సంబంధిత వ్యాధులున్న వారు హోమియో వైద్య సేవలు వినియోగించుకోవాలన్నారు.ఈ వైద్య శిబిరంలో డాక్టర్ అప్పనా,డాక్టర్ సందీప్ రెడ్డి,వార్డు సభ్యులు రానా ప్రతాప్ సింగ్,పిల్లి తిరుపతి,బోయిని వేణుగోపాల్,పంచాయతీ కార్యదర్శి సంపత్, మండల హెల్త్ సూపర్వైజర్ పద్మ,ల్యాబ్ టెక్నీషియన్ మంజుల, రాణి,నిర్మల జ్యోతి,ఆశా కార్యకర్తలు కల్పన,స్వరూప,కవిత గ్రామ పంచాయితీ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.



# సంయుక్త పాఠశాలలో 'అరైవ్ అలైవ్ - 2026'

**విద్యార్థులు, పాఠశాల యాజమాన్యం**
**బస్ డ్రైవర్లకు రోడ్డు భద్రతపై దిశా నిర్దేశం**
**గమ్యస్థానానికి చేరుకోవడమే కాదు**
**సురక్షితంగా చేరుకోవడమే ముఖ్యం**
**జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్**

సంగారెడ్డి జిల్లా : వాస్తవం

సంగారెడ్డి పట్టణంలోని సంయుక్త పాఠశాలలో విద్యార్థులు,పాఠశాల యాజమాన్యం,బస్ డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపిఎస్ విద్యార్థులు ట్రాఫిక్ అవగాహనపై ఆటలు, పాటల ద్వారా ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ,రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించి ప్రజల ప్రాణాలను కాపాడాలనే లక్ష్యంతో నిర్వహిస్తున్న ప్రత్యేక ఉద్యమమే "అరైవ్ అలైవ్ - 2026" అని తెలిపారు. విద్యార్థులే భవిష్యత్తుకు బాధ్యతాయుత పౌరులని, చిన్న వయస్సు నుంచే ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పిస్తేనే రోడ్డు ప్రమాదాలను తగ్గించవచ్చని అన్నారు.విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనలను తెలుసుకుని తమ తల్లిదండ్రులకు కూడా అవగాహన కల్పించాలని సూచించారు.రోడ్డు ప్రమాదాల నివారణకు వాహనదారులు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ, పరిమిత వేగంతో వాహనాలు నడపాలని సూచించారు. ద్విచక్ర వాహనాలు నడిపే వ్యక్తితో పాటు వెనుక కూర్చున్న వ్యక్తి కూడా తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ఫోర్ వీలర్ నడిపేటప్పుడు సీట్?బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు.మద్యం సేవించి వాహనాలు నడపరాదని,మద్యం మత్తులో ఏకాగ్రత కోల్పోయి ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉందని హెచ్చరించారు.ఓవర్ స్పీడ్ క్షణిక ఆనందం ఇవ్వవచ్చుగానీ, ప్రాణాపాయానికి దారి తీయవచ్చని అన్నారు.అనంతరం జిల్లా ఎస్పీ "అరైవ్ అలైవ్ -- 2026" పోస్టర్లను ఆవిష్కరించి, ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్లు పంపిణీ చేశారు. హెల్మెట్ తలకే కాకుండా మొత్తం కుటుంబానికి రక్షణ ఇస్తుందని గుర్తు చేస్తూ, వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. వాహనదారులచే ట్రాఫిక్ నిబంధనలు పాటించాలనే ప్రతిజ్ఞచేయించారు.అరైవ్ అలైవ్ రోడ్డు భద్రతా అవగాహనలో భాగంగా మహిళా కానిస్టేబుల్ వనజ ట్రాఫిక్ నియమాలను ప్రతిబింబించేలా అందమైన రంగురంగుల ముగ్గును రూపొందించారు. ఈ ముగ్గు ద్వారా ట్రాఫిక్ నియమాలను కళ్లకు కట్టినట్లు చిత్రీకరించిన మహిళా కానిస్టేబుల్ వనజను జిల్లా ఎస్పీ అభినందించారు.ఈ కార్యక్రమంలో సంయుక్త పాఠశాల ప్రిన్సిపల్ సంతోష్, సంగారెడ్డి డీఎస్పీ సత్తయ్య గౌడ్,ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ, కొండాపూర్ ఇన్స్పెక్టర్ సుమన్ కుమార్, ఎస్ఐ సోమేశ్వరి, మునిపల్లి ఎస్ఐ రాజేష్ నాయక్ పాఠశాల యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.







# మున్సిపల్ బరిలో సీనియర్ జర్నలిస్టు

## 14వ వార్డు నుంచి పోటీకి సిద్ధమైన కరుణాకర్

**వాస్తవం : తిరుమలగిరి**

తిరుమలగిరి మున్సిపల్ ఎన్నికల్లో కౌన్సిలర్‌గా పోటీకి సిద్ధమంటున్న సీనియర్ జర్నలిస్ట్.ప్రజల్లో బలమైన గుర్తింపు ఆయన సొంతం. అధికారుల నిర్లక్ష్యాన్ని వెలుగులోకి తీసుకువచ్చిన జర్నలిస్టుగా మంచి గుర్తింపు. వార్తలతో కాదు..అధికారంతోనే సమస్యలు పరిష్కారం అవుతాయని నిర్ణయం,గత కొన్ని సంవత్సరాలుగా జర్నలిజం వృత్తిలో కొనసాగుతూ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్న సీనియర్ జర్నలిస్టు పసుపులేటి కరుణాకర్ రాజకీయ రంగ ప్రవేశానికి సిద్ధమయ్యారు. త్వరలో జరగనున్న తిరుమలగిరి మున్సిపల్ ఎన్నికల్లో 14వ వార్డు నుంచి కౌన్సిలర్‌గా పోటీ చేసేందుకు ఆయన సన్నాహాలు ముమ్మరం చేశారు. 1996లో విద్యార్థి నాయకుడిగా తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించిన పసుపులేటి కరుణాకర్, కాంగ్రెస్ పార్టీ విద్యార్థి సంఘమైన ఎన్ఎస్ యుఐ కాలేజీ ప్రెసిడెంట్‌గా ఎన్నికై విద్యార్థి సమస్యలపై అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించారు.అనంతరం సూర్యాపేటలోని ఎస్వి కళాశాల ఐక్య విద్యార్థి సంఘ అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహిస్తూ విద్యార్థుల హక్కుల కోసం పోరాటాలు చేశారు. 2002లో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో భాగంగా ఉస్మానియా యూనివర్సిటీలో అడుగుపెట్టి,విద్యార్థి ఉద్యమాల్లో చురుకుగా పాల్గొన్నారు. ఆ దశ నుంచే విద్యార్థి సమస్యలతో పాటు సామాన్య ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడంలో కీలక పాత్ర పోషించారు. తిరుమలగిరి మండలంలో ఒక ప్రైవేట్ డిగ్రీ కళాశాలలో లెక్చరర్‌గా పనిచేస్తూనే, ప్రజా సేవ పట్ల ఉన్న తపనతో 2008లో ప్రారంభమైన సాక్షి తెలుగు దినపత్రికలో మండల రిపోర్టర్ గా చేరారు. గ్రామీణ సమస్యలు, ప్రజల కష్టాలు, అధికారుల నిర్లక్ష్యాన్ని తన కథనాలద్వారా వెలుగులోకి తీసుకువచ్చి ప్రజల్లో విశేష ఆదరణ పొందారు.అయితే వార్తల ప్రచురణతోనే అన్ని సమస్యలు పరిష్కారం కావడం లేదన్న భావనతో ఆయన హైదరాబాదుకు వెళ్లి రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా సమస్యలపై తన కలం ద్వారా అనేక సమస్యల పరిష్కరం కోసం కృషి చేశారు. సంచార జాతులతో పాటు పలు కుల సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి వాటి సమస్యల కోసం అనేక సార్లు ఇందిరపార్కు దగ్గర నిరహార దీక్షలు కూడ చేపాట్టాడు.ఆ క్రమంలో బీసీ కుల సంఘాల రాష్ట్ర కోశాధికారిగా ఎన్నికై, బీసీ సమస్యలతో పాటు అనేక ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహించారు. సామాజిక న్యాయం కోసం నిరంతరం ఉద్యమించారు. ప్రస్తుతం తన స్వగ్రామమైన తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్ర అభివృద్ధికై ఏదైనా చేయాలన్న సంకల్పంతో, స్థానిక యువత, పెద్దల ప్రోత్సాహంతో ఈసారి 14వ వార్డు నుంచి



రాజకీయంగా బరిలోకి దిగాలని నిర్ణయించారు.ఎప్పుడూ ప్రజల మధ్య ఉంటూ సమస్యల పరిష్కారంలో ముందుండే జర్నలిస్టుగా గుర్తింపు పొందిన పసుపులేటి కరుణాకర్‌కు స్థానికంగా మంచి ప్రజాదరణ ఉందని సమాచారం. దీంతో ఆయనకు గెలుపు అవకాశాలు మెరుగ్గా ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.అయితే ఎన్నో సంవత్సరాలుగా సేవ చేసిన కాంగ్రెస్ పార్టీ ఈ జర్నలిస్టుకు టికెట్ కేటాయిస్తుందా? లేక డబ్బు ప్రభావంతో ఇతర బడా నాయకులకు అవకాశం ఇస్తుందా? అన్నది రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చకు దారితీస్తోంది. ఏదేమైనా, ప్రజలతో మమేకమై పనిచేసిన ఈ జర్నలిస్టు రాజకీయ ప్రయాణం ఎలా మలుపు తిరుగుతుందో వేచి చూడాల్సిందే.

# శ్రీ హనుమాన్ ఆలయ అభివృద్ధికి సహకరిస్తా

## ఎమ్మెల్యే లక్ష్మి కాంతారావు

**వాస్తవం : మద్నూర్**

కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలం మేనూర్ గ్రామంలో శ్రీ హనుమాన్ మందిరం ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. సోమవారం రోజునఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే  నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన ఆలయ కమిటీ సభ్యులకు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ,ఆలయ అభివృద్ధికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.అదేవిధంగా ఆలయ పరిపాలన సక్రమంగా నిర్వహించే విధంగా కమిటీ సభ్యులకు అవసరమైన సలహాలు, సూచనలు చేశారు..ఈ కార్యక్రమం




లో ఆయనతో పాటు కామారెడ్డి డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్,దేవాదాయ శాఖ అధికారులు,ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు..

# న్యాయం చేస్తాం

## కంటెస్టెడ్ కార్పోరేటర్ బండపల్లి భవాని శంకర్



**వాస్తవం  : జూబ్లీహిల్స్**

రహమత్ నగర్ డివిజన్ ( జూబ్లీహిల్స్ నియోజకవర్గం) శ్రీరామ్ నగర్ బస్తీలో రెండు రోజుల క్రితం హై టెన్షన్ వైర్ల ద్వారా జరిగిన షాట్ సర్క్యూట్‌లో గాయపడినటువంటి బాధితుడి కుటుంబ పరిస్థితిని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి.నవీన్ యాదవ్  దృష్టికి తీసుకువెళ్లి వారికి నష్టపరిహారం అందే విధంగా న్యాయం చేస్తామని  బండపల్లి భవాని శంకర్  (రహమత్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ కార్పోరేటర్ ) బాధితులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భవాని శంకర్ తో పాటు రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో గ్యారా నాగరాజు (డివిజన్ ప్రధాన కార్యదర్శి),జాఫర్ హుస్సేన్( డివిజన్ మాజీ అధ్యక్షులు) ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు అరుణ్ గౌడ్, ఇబ్రహీం,శివ,దేవేందర్, ఆలీ తదితరులు పాల్గొన్నారు.

# చిరుత దాడిలో దూడ మృతి

**వాస్తవం : దౌల్తాబాద్**

దౌల్తాబాద్ తండా శివారులో చిరుత సంచారం భయాందోళనకు గురి చేస్తోంది. ఆదివారం అర్ధరాత్రి గ్రామ శివారులో రైతు రెడ్యా తన పొలంలో రోజు మాదిరిగా పశువులను కట్టివేశాడు. ఉదయం దూడ లేకపోవడంతో చుట్టుపక్కల చూసేసరికి దూడ మృతదేహం కనిపించడంతో అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు.బీట్ ఆఫీసర్ వేణు ఘటనాస్థలికి చేరుకుని చిరుత పులి ఆనవాళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ పొలాల్లో ఉన్న పశువులను ఇంటి వద్దకు తీసుకువెళ్లాలని, చిరుత పులి కనిపిస్తే వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని అన్నారు. గ్రామస్తులు,రైతులు భయాందోళనకు గురికాదని అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.








# ఉచిత ప్లాస్టిక్ సర్జరీ శిబిరం సద్వినియోగం చేసుకోవాలి

**అఖిల రాజ్ ఫౌండేషన్ మండల అధ్యక్షుడు కోరే శేఖర్**

**వాస్తవం : దౌల్తాబాద్**

అఖిల రాజ్ ఫౌండేషన్ ఇతర స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో ప్రముఖ అమెరికా ప్లాస్టిక్ సర్జరీ వైద్యులచే ఉచితంగా నిర్వహించే ప్లాస్టిక్ సర్జరీ శిబిరంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అఖిల రాజ్ ఫౌండేషన్ మండల అధ్యక్షులు కోరే శేఖర్ పిలుపునిచ్చారు. మండల పరిధిలో ముబారస్ పూర్‌లో ఉచిత ప్లాస్టిక్ సర్జరీ గోడ పత్రిక విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అఖిల రాజ్ ఫౌండేషన్, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో ప్రముఖ అమెరికా ప్లాస్టిక్ సర్జరీ వైద్యుల చేత ఉచిత సర్జరీ శిబిరం హైదరాబాద్‌లో జనవరి 26 నుంచి ఫిబ్రవరి 4 వరకు డాక్టర్ ఈశ్వర్ చందర్ చారిటబుల్ హాస్పిటల్, సీతారాం బాగ్, ఓల్డ్ మల్లేపల్లి, హైదరాబాద్ నందు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ వైద్య శిబిరంలో గ్రహణ మొర్రికరెంట్ షాక్,అగ్ని ప్రమాదంలో కాలిన గాయాలు ఇతర కారణాలతో ఇబ్బంది పడుతున్న వారికి లక్షల ఖరీదైన సర్జరీ ఉచితంగా చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. పూర్తి వివరాల కోసం 9949691182,9908010610 ఫోన్ నంబర్‌లో సంప్రదించి పూర్తి వివరాలు తెలుసుకోవచ్చని, పేర్లు నమోదు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు విజయ్,కర్ణాకర్,యాదగిరి,స్వామి,పాషా, పర్శరాములు,మహేష్, కెనిల్,నర్సిములు,చందు, మహేష్ తదితరులు పాల్గొన్నారు




# ఉచిత కుట్టు మిషన్ల పంపిణీ

**హాజరైన ఎమ్మెల్సీ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్**

**మేడిపల్లి : వాస్తవం**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ మహిళా పథకం కింద మేడ్చల్ నియోజకవర్గంలోని మైనార్టీ వర్గాల మహిళలకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వారీగా 900 మేడ్చల్ నియోజకవర్గంలో 200 ఉచిత కుట్టు మిషన్లు మంజూరు అయిన సందర్భంగా గ్రేటర్ హైదరాబాద్ మేడ్చల్ జిహెచ్ఎంసీ పరిధిలోని అత్వెల్లి జిఎన్ఆర్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇం చార్జీ తోటకూర వజ్రేష్ యాదవ్,టీపీసీసీ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి,రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్, రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు మహమ్మద్ ముజీబ్ బుద్దీన్ తదితర నాయకులతో కలిసి లబ్ధిదారుల కు ఉచిత కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భం గా తోటకూర వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ, మహిళలకు స్వయం ఉపాధి కల్పించాలన్న లక్ష్యంతో మేడ్చల్ నియోజకవర్గంలోని మైనార్టీ వర్గాల మహిళలకు ఈ కుట్టు మిషన్లు అందజేస్తున్నామని తెలిపారు. ఈ పథకం ద్వారా వృత్తిపరమైన నైపుణ్యాలు పెంపొందడంతో పాటు స్వయం ఉపాధికి అవకాశాలు ఏర్పడతాయని, ముఖ్యంగా నిరుద్యోగ మహిళలు దీని ద్వారా ఎక్కువగా లబ్ధి పొందుతారని పేర్కొన్నారు. ప్రభుత్వం పేద వర్గాల సంక్షేమానికి నిరంతరం కట్టుబడి ఉందని అన్నారు.



# ఎంజీఎంలో వృద్ధులకు ప్రత్యేక చికిత్స ఏర్పాటు

**సూపరింటెండెంట్ డాక్టర్ హరీష్ చంద్రా రెడ్డి భరోసా**

**వరంగల్ ప్రతినిధి : వాస్తవం**

వరంగల్ మహాత్మా గాంధీ స్మారక వైద్యశాలలో వైద్యం కోసం వచ్చే వృద్ధులకు సకాలంలో వైద్య సేవలు అందించే విధంగా తగిన చర్యలు తీసుకుంటామని ఎంజీఎం ఆస్పత్రి సూపరింటెండెంట్(చెవి ముక్కు గొంతు విభాగం అధిపతి) డాక్టర్ హరీష్ చంద్రా రెడ్డి భరోసా ఇచ్చారు. ఈ మేరకు సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సూపరింటెండెంట్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓపీలో వైద్యం కోసం వచ్చే వృద్ధులకు అన్ని రకాల వైద్య సేవలు ఒకే దగ్గర అందించడా నికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఓపి విభాగంలో వృద్ధులకు అందిస్తున్న వైద్య సేవలను మరింత పెంచాలని,వృద్ధుల పట్ల వైద్య సిబ్బంది మర్యాద పూర్వకంగా ఉండేలా చూడాలని అసోసియేషన్ సహాయ కార్యదర్శి డాక్టర్ రాజేంద్రప్రసాద్ విజ్ఞప్తి చేశారు. దీనికి ఆయన స్పందిస్తూ ఇకపై వృద్ధులకు జనరల్ మెడిసిన్‌తో పాటు జనరల్ సర్జన్, ఆర్థో వైద్య సేవలు ఒకే దగ్గర అందించడానికి చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్‌ను వారు సత్కరించారు. కార్యక్రమంలో మోహన్ వారణాసి,శ్రీకాంత్, కృష్ణమాచారి,వి ఆర్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.



**ప్రత్యేక పారిశుద్ధ కార్యక్రమంలో భాగంగా**

## మొక్కలు నాటిన డిప్యూటీ కమిషనర్ శైలజ

**ప్రజలందరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి**



**మేడిపల్లి : వాస్తవం**

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పదవ ఉప్పల్ జోన్‌లో ప్రత్యేక పరిశుద్ధ కార్యక్రమం స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ లో భాగంగా సాయిరాం నగర్ పబ్లిక్ టాయిలెట్ నందు క్లీన్ చేయించి మొక్కలను డిప్యూటీ కమిషనర్ శైలజ మున్సిపల్ సిబ్బందితో కలిసి నాటించడం జరిగింది. అనంతరం దేవేందర్ నగర్ కాలనీ ఫేస్ టూ లో పర్యటించి ప్రతి ఒక్కరు ఇంటిలోని చెత్తను చెత్త బండిలోనే వేయాలని ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలందరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం వలన ఎలాంటి అంటువ్యాధులు ప్రభులవని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ డబ్ల్యూ ఎం ఏఈ మహేష్, హెల్త్ అసిస్టెంట్ వినోద్,వార్డు సూపర్వైజర్లు జడిగే శ్రీను, గుర్రాల శివ తదితరులు పాల్గొన్నారు.

## మా గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించండి



**ఎమ్మెల్యేకు వినతి పత్రం ఇచ్చిన ధన్నూర్ సర్పంచ్**

**బస్సు సౌకరం లేక విద్యార్థులు కష్టాలు**

**వాస్తవం : మద్నూర్**

కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలంలోని దన్నూరు గ్రామ సర్పంచ్ జయశ్రీ దేవదాస్ పటేల్ సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి తరలివెళ్లి మా ఊరికి బస్సు సౌకర్యం కల్పించాలని వినతిపత్రాన్ని అందజేశారు.సర్పంచ్ విన్నపాన్ని ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు వెంటనే స్పందిస్తూ మీ ఊరికి త్వరలోనే బస్సు సౌకర్యం కల్పిస్తాననిహామీ ఇచ్చినట్లు సర్పంచ్ తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న రవాణా సమస్యలను సర్పంచ్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా విద్యార్థులు, ఉద్యోగులు, వృద్ధులు బస్సు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే ధనూర్ గ్రామానికి త్వరలోనే ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ప్రజల అవసరాలను ప్రాధాన్యతగా తీసుకుని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఎమ్మెల్యేను కలిసినా ధనూర్ సర్పంచ్‌తో ఉప సర్పంచ్ గ్రామ పెద్దలు ప్రజలు ఉన్నారు.

జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల
ప్రకటనల కోసం సంప్రదించండి
8074124190






# 'తెలుగు' బాట పట్టిన తమ్ముళ్లు

## పునర్నిర్మాణం జరిగితే వలసలు ఎన్నికలకు టీడీపీ రె'ఢీ'!

**వరంగల్ ప్రతినిధి : వాస్తవం**

తెలుగుదేశం తమ్ముళ్లు ఆ బాట పడుతున్నారు. మొన్నటి వరకు స్తబ్దుగా ఉన్న కొందరు సొంత గూటికి చేరేందుకు ఆసక్తి చూపుతున్నారు. గతంలో టీడీపీలో చురుకుగా పని చేసిన ఆ పార్టీ నాయకులు సొంత గూటికి చేరిపోతున్నారు. 1995 నుంచి పార్టీలో కీలకంగా వ్యవహరించిన సీనియర్ నాయకులు మారేడుపాక హరికృష్ణ, చిలువేరు నవీన్ కుమార్ తమ అనుచరులతో నలభై ఏళ్ల చరిత్ర కలిగిన తెలుగుదేశం పార్టీలో తిరిగి చేరనున్నట్లు ధీమా వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పార్టీకి పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు తామంతా కలిసి కట్టుగా పనిచేస్తామని చెప్పారు. ఈ నేపథ్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో చాలా మంది సీనియర్ నాయకులు, కార్య కర్తలు తెలుగుదేశం పార్టీలోకి రావడానికి సుముఖంగా ఉన్నట్లు తెలుస్తోంది. తెలంగాణలో టీడీపీ పునర్నిర్మాణం జరిగిన మరుసటి రోజు నుంచే పార్టీలోకి వలసలు మొదలవుతాయని ఆ పార్టీ వర్గీయులు స్పష్టం చేశారు. వేరే పార్టీలోకి వెళ్లడం వలన నాయకులకు, సామాన్య కార్యక ర్తలకు ఎటువంటి గుర్తింపు ఉండటం లేదని, కనీసం గౌరవ మర్యాదలు కూడా ఇవ్వడం లేదని, అయితే తెలుగుదేశంపార్టీలో ప్రతీ ఒక్కరూ గౌరవ మర్యాదలు ఇచ్చిపు చ్చుకుంటారని తెలిపారు. మాతృ సంస్థలోనే తమకు గుర్తింపు ఉంటుందనే ఉద్దేశ్యంతో టీడీపీలోకి వెళ్లాలని నిర్ణయించుకున్నట్లు కొందరు సీనియర్ నాయ కులు తేల్చి చెప్పారు. త్వరలో పార్టీకి పూర్వ వైభవం వస్తుందని చెబుతున్నారు.

**ఎన్నికల్లో పోటీకి సై..!**

ఇక మీదట ఏ ఎన్నికల్లో కూడా టీడీపీ గట్టిపోటీ ఇస్తుందని కొందరు సీనియర్లు ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెసు, బీజేపీ, బీఆర్ ఎస్ పార్టీలకు టీడీపీ ప్రత్యామ్నాయ



పార్టీగా తెలంగాణలో ముందు వరుసలో ఉంటుందని చెప్పారు. త్వరలో నిర్వహించబోయే మునిసిపల్ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ నుంచి ఆ పార్టీ అభ్యర్థులు పోటీ చేయనున్నట్లు సమాచారం.ఇందు కోసం రంగం సిద్ధమవుతోందని తెలిసింది. సంక్రాంతి పండుగ తర్వాత పార్టీ అధిష్టానం తెలంగాణలో టీడీపీ పునర్నిర్మాణంకై శ్రీకారం చుడుతుందని పార్టీ వర్గాల సమాచారం.

# ఓటరు జాబితా పారదర్శకంగా రూపొందించాలి

## సీతారాం ధూళిపాళ

**వాస్తవం : రాజేంద్రనగర్**

ఓటరు జాబితాను అనధికారిక ఏజెంట్ల ద్వార కాకుండా అధికారికంగా పారదర్శకంగా రూపొందించాలని మణికొండ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం బిఆరఎవతీతీచస్ నాయకులు చీఫ్ ఎలక్షన్ అధికారిని కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా సీతారాం మాట్లాడుతూ..ప్రస్తుతం 127 మణి కొండ, 128 నెక్నాంపూర్ వార్డుల ఓటర్ల జాబితాను పారదర్శకత లేకుండా రిమోట్ కంట్రోల్డ్, అనధికార ఏజెంట్ల యాక్సెస్ ద్వారా నిర్వహిస్తున్నారన్నారు.భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 326 ప్రకారం ఓటు హక్కు అనేది రాజ్యాంగం కల్పించిన హక్కు అన్నారు. ఆ హక్కును కాలరాస్తూ ప్రజాస్వామ్య వ్యవస్థను అపహాస్యం చేసే విధంగా కొందరు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ప్రస్తుత నార్సింగ్ మున్సిపల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఆధ్వర్యంలో బూత్ లెవెల్ అధికారుల ఆధీనంలో ఓటర్ల జాబితా తయారీ రూపొందించాల్సి ఉంటుంది.కానీ అందుకు విరుద్ధంగా మండల రెవెన్యూ అధికారి ఆధ్వర్యంలో అనధికారిక ఏజెంట్లు ఓటరు జాబితా ప్రక్రియ చేప



డుతున్నారని ఆరోపించారు. దీని కారణంగా ఓటరు దరఖాస్తులు ఫీల్డ్ వెరిఫికేషన్ లేకుండా తిరస్కరించబడుతున్నాయని పేర్కొన్నారు. దరఖాస్తుదారులు బూత్ లెవెల్ అధికారులను సంప్రదించినప్పుడు మాకు ఏమీ తెలియదని చెప్పడం విడ్డూరంగా ఉందని చెప్పటం సిగ్గుచేటని అన్నారు. రాజ్యాంగ ఓటు హక్కును అనధికారిక వ్యక్తులు తొలగించడం ప్రజాస్వామ్య వ్యవస్థను అపహాస్యం చేయడమేనని చెప్పారు. ఇందులో భాగంగానే ఓటరు జాబితాలో అవకతవకలు,ప్రైవేట్ వ్యక్తుల అజమాయిషీ జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరుతూ చీఫ్ ఎలక్షన్ అధికారిని కలిసి వినతిపత్రం అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుంభగల్ల ధనరాజ్, గుట్ట మీది నరేందర్, ఉపేంద్ర నాథ్ రెడ్డి, అందె లక్ష్మణ్ రావు, శ్రీకాంత్, షేక్ ఆరిఫ్, సుమనలిని, జయరామ్, శ్రీధర్, బిందు, దేవి ప్రియ, రఫిక్ పాల్గొన్నారు.

# పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి



## సర్పంచ్ సుజాత సత్యం

**హత్నూర : వాస్తవం**

హత్నూర మండలం కొన్నాల గ్రామంలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించామని సర్పంచ్ సుజాత సత్యం అన్నారు.సోమవారం ఆమె మాట్లాడుతూ.. గ్రామంలో ఉన్న సైడ్ డ్రైనేజ్ ని శుభ్రం చేయడం జరుగుతుందన్నారు. సైడ్ కాలువలో పేరుకుపోయిన చెత్త చెదారం వల్ల నీరు చేరి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న సందర్భంగా ఈ సమస్యలకు పరిష్కారం కోసం సైడ్ కాలువలు శుభ్రం చేయించడం జరిగిందన్నారు. కుల మత విభేదాలు లేకుండా పార్టీలకు అతీతంగా గ్రామంలోని ఉన్నటువంటి అన్ని వార్డులలో అభివృద్ధి చేస్తామని తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం ఏ పని అయినా సమర్థవంతంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# కాటారంలో సోలార్ పనుల పరిశీలన

## రెడ్కో జిల్లా మేనేజర్ మహేందర్ రెడ్డి

**వాస్తవం : కాటారం**

సౌర శక్తి వినియోగం ద్వారా గ్రామాలను విద్యుత్ స్వయం సమృద్ధిగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మోడల్ సోలార్ విలేజ్ కార్యక్రమం జిల్లాలో ప్రారంభం కానుంది. రాష్ట్రవ్యాప్తంగా ఎంపిక చేసిన 81 గ్రామాల్లో భాగంగా జయశంకర్ భూపాల పల్లి జిల్లా కాటారం గ్రామం ఎంపికైంది.ఈ ప్రాజెక్టు కింద కాటారం గ్రామంలోని 700 గృహాలపై ప్రతి ఇంటికి 2 కిలోవాట్ల సామర్థ్యం గల సోలార్ యూనిట్లు ఏర్పాటు చేయనున్నారు. గృహ అవసరాలకు మిగిలిన విద్యుత్‌ను నెట్ మీటర్ ద్వారా గ్రిడ్‌కు అనుసంధానం చేయడంతో వినియోగదారులకు అదనపు ఆదాయం లభించనుంది.అలాగే గ్రామంలోని 228 వ్యవసాయ పంప్‌సెట్లకు 7.5 కిలోవాట్ల సోలార్ యూనిట్లు అమర్చనున్నారు. వ్యవసాయ అవసరాల అనంతరం మిగిలిన విద్యుత్?ను గ్రిడ్?కు అనుసంధానం చేయడం ద్వారా రైతులకు కూడా అదనపు ఆదాయం వచ్చే అవకాశం ఉంది.ఈ సోలార్ యూనిట్లను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా రెడ్కో సంస్థ ద్వారా ఏర్పాటు చేయనుంది. కార్యక్రమంలో భాగంగా గత వారం రోజులుగా కాటారం గ్రామంలో సర్వే జరుగుతోంది.ఈ సందర్భంగా రెడ్కో జిల్లా మేనేజర్ మహేందర్ రెడ్డి సర్వే, ఇన్‌స్టలేషన్ పనులను పరిశీలించి ఏజెన్సీ వారికి తగిన సూచనలు చేశారు. రెండు నెలల్లో ప్రాజెక్టు పూర్తి అవుతుందని, దీని వల్ల కాటారం గ్రామంలో విద్యుత్ అంతరాయాల సమస్యలు పరిష్కారమవుతాయని, గృహ వినియోగదారులు మరియు రైతులకు అదనపు ఆదాయం లభి



స్తుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో కాటారం విద్యుత్ ఏఈ ఉపేందర్, లైన్ ఇన్‌స్పెక్టర్ కిరణ్‌కాంత్, రెడ్కో ఫీల్డ్ ఆఫీసర్ దీపక్, అలాగే ఏజెన్సీ బాధ్యులు శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు

# మోడల్ సోలార్ విలేజ్ ఎంపికకు ప్రణాళికలు

**జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**పీఎం సూర్య ఘర్ పథకం కింద సమగ్ర సోలరైజేషన్ పై సమీక్ష**

**రూ.1 కోటి 22 లక్షలతో ప్రాజెక్ట్ అమలుకు ప్రతిపాదన**

**వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)**



మోడల్ సోలార్ విలేజ్ జిల్లాలోని ఒక గ్రామాన్ని ఎంపికకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. భారత ప్రభుత్వ నూతన, పునరుత్పాదక శక్తి మంత్రిత్వ శాఖ ద్వారా అమలు చేస్తున్న "ప్రధానమంత్రి సూర్య ఘర్: ఉచిత విద్యుత్ యోజన ( పీఎం సూర్య ఘర్: ముఫ్త్ బిజిలి యోజన) కింద జిల్లా లో ఇప్పటికే సోలార్ విద్యుత్ ఎక్కువ వినియోగిస్తున్న గ్రామాన్ని మోడల్ సోలార్ విలేజ్ గా అభివృద్ధి చేసేం దుకు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో రెడ్కో, డీఆర్డీఓ, డీపీఓ సెస్ శాఖల అధికారులతో సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడు తూ....గ్రామ స్థాయిలో సంపూర్ణ సోలరైజేషన్, స్వచ్ఛ శక్తి వినియోగం, శక్తి స్వయం సమృద్ధిని ప్రదర్శించడమే ఈ మోడల్ సోలార్ విలేజ్ కార్యక్రమం ముఖ్య లక్ష్యమని తెలిపారు. ఎంఎన్ ఆర్ఈ మార్గదర్శకాలకు అనుగుణంగా, జిల్లాస్థాయి కమిటీ ఒక గ్రామాన్ని మోడల్ సోలార్ విలేజ్ కార్యక్రమం అమలుకు ఎంపిక చేస్తుందని వెల్లడించారు. ఈ ప్రాజెక్టు అమలుకు తెలంగాణ పునరుద్ధరణీయ ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ లిమిటెడ్)ను నియమించారని వివరించారు. ఎంపిక చేసిన గ్రామంలో ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, ఆరోగ్య కేంద్రాలు వంటి కార్యాలయాలకు విద్యుత్ ఖర్చుల భారం తగ్గించేందుకు సోలార్ పవర్ ఉపయోగ పడుతుందని తెలిపారు. వీటికి సంబంధించిన అన్ని ప్రతిపాదనలు, పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మొత్తం ప్రాజెక్ట్ వ్యయం రూ. 122.38 లక్షలు కాగా, ఇందులో రూ. 100 లక్షలను కేంద్ర ఆర్థిక సహాయంగా ఎంఎన్ఆర్ఈ నుంచి కోరుతున్నారని, మిగితా రూ. 22.38 లక్షలను గ్రామ పం చాయతీ వాటాగా సమకూర్చనున్నారని రెడ్కో అధికారులు వివరించారు. ఈ సమావేశంలో డీఆర్డీఓ గీత, రెడ్కో అధికారి లక్ష్మీ కాంతరావు, సెస్ ఎండీ శ్రీని వాస్ రెడ్డి , ఎల్డీఎం మల్లికార్జున రావు, డీపీఓ కార్యాల య ఏవో నరేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకల్లో అంబేద్కర్ చిత్రపటం తప్పనిసరి

**-మాల మహానాడు ఆధ్వర్యంలో అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) భాస్కరరావుకు వినతి పత్రం అందజేత**

**వలిగొండ : వాస్తవం**



ఈ నెల 26న జరిగే గణతంత్ర దినోత్సవ వేడుకలో రాజ్యాంగ నిర్మాత,ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటం పెట్టాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షులు పెరుమాండ్ల యాదగిరి, వలిగొండ మండల అధ్యక్షులు కూచిమల్ల నాగేష్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) భాస్కరరావుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రతి గ్రామం నుండి జిల్లా వరకు గవర్నమెంట్ ఆఫీసులలో,ప్రైవేట్ ఆఫీసులలో,వివిధ కుల సంఘాల ఆధ్వర్యంలో జనవరి 26న జరిగే గణతంత్ర దినోత్సవ వేడుకలలో అంబేద్కర్ చిత్రపటం ఉండేలా సూచించాలని అడిషనల్ కలెక్టర్ను వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కాశమల్ల శేఖర్, సహాయ కార్యదర్శి కట్ల సురేష్, సంస్కృతిక కార్యదర్శి కూచిమల్ల కుమార్, వెలువర్తి గ్రామ అధ్యక్షులు కూచిమల్ల నాగేంద్ర ప్రసాద్, సీనియర్ నాయకులు వలమల్ల రత్నయ్య, జక్క స్వామి, మద్దెల వెంకటేశం, బెల్లపు కృష్ణస్వామి తదితరులు పాల్గొన్నారు.

# చత్రపతి శివాజీ విగ్రహ ప్రతిష్టకు పోస్టర్ ఆవిష్కరణ

**వాస్తవం : ఎల్లారెడ్డిపేట**



ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో చత్రపతి శివాజీ విగ్రహ ప్రతిష్ఠాపన దిశగా యువసేన యూత్ కీలక ముందడుగు వేసింది. గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామంలోని అన్ని యూత్ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేసి, విగ్రహ ప్రతిష్టకు స్థల పరిశీలన, నిర్మాణ విధానం తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా విగ్రహ నిర్మాణానికి సంబంధించి యూత్ సభ్యులు తమ అభిప్రాయాలు, సూచనలు వెల్లడిస్తూ, తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. చత్రపతి శివాజీ విగ్రహ ప్రతిష్ట గ్రామానికి గౌరవాన్ని తీసుకొస్తుందని, యువతలో దేశభక్తి, నాయకత్వ గుణాలు పెంపొందించేందుకు దోహదపడుతుందని పలువురు అభిప్రాయపడ్డారు. అనంతరం యువసేన యూత్ ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ పోస్టర్ను ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం విజయవంతంగా జరిగేందుకు గ్రామ యువతంతా ఐక్యంగా ముందుకు సాగాలని నిర్ణయించారు.

## గ్రామపంచాయతీ ట్రాక్టర్ను ప్రైవేట్ వ్యక్తి నడుపుతున్న దృశ్యం



**వాస్తవం : మాడుగులపల్లి**

నాగార్జునసాగర్ నియోజకవర్గ మాడుగులపల్లి మండల పరిధిలోని గజలపురం గ్రామపంచాయతీలో పర్మనెంట్గా ట్రాక్టర్ డ్రైవర్ ఉన్నప్పటికీ అతనికి నెల నెల ప్రభుత్వం నుండి అతని అకౌంట్లోకి డబ్బులు పడుతున్నప్పటికీ అతని స్థానంలో రాజకీయ కక్షతో వేరొక ప్రైవేట్ ట్రాక్టర్ డ్రైవర్ను టెంపరేవరిగా నియమించుకుంటూ గ్రామంలో ఉన్నటువంటి గ్రామపంచాయతీ ట్రాక్టర్ ద్వారా నిబంధనలకు విరుద్ధంగా ఆ ప్రైవేట్ డ్రైవర్ ద్వారా చెత్తను సేకరిస్తున్నారని ఒకవేళ ఏదైనా ప్రమాదం జరిగితే సర్పంచ్ మరియు పాలకవర్గం అదే విధంగా పంచాయతీ కార్యదర్శి మరియు ఎంపీడీవో, ఎంపీవోలు బాధ్యత వహించాలని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## నూతన సర్పంచులకు సన్మానం



**వాస్తవం : మాడుగులపల్లి**

మండల కేంద్రంలో వి ఎస్ గార్డెన్లో నూతనంగా ఎన్నికైన సర్పంచ్లకు సోమవారం ఎంపీడీవో జి. వంశీధర్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీఓ టి. సంగీత, ఏ పీ ఓ ఎన్ శ్రీనివాస్ రెడ్డి, ఈసీ బాలు నాయక్, హౌజింగ్ ఏ ఇ ఇ సౌమ్య, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశం



**వాస్తవం : జగదేవపూర్**

మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపిడిఓ పి. వేణుగోపాల్ రెడ్డి పంచాయతీ కార్యదర్శులు,ఉపాధిహామీ పథకం సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో ఉపాధి హామీ పథకం ద్వారా పలు పనులు ప్రారంభించి కులీ లకు పని కల్పించాలని, అదేవిధంగా గ్రామాల్లో నర్సరీల లో మొక్కలు పెంచేందుకు ఏర్పాట్లు పూర్తి చేయాలని, ఇంటి పన్నులు గ్రామాల్లో 100శాతం వసూలు పూర్తి చేయాలని అన్నారు. జవీ కప్ గ్రామాల్లో యువత, విద్యార్థులు పాల్గొనేలా పంచాయతీ కార్యదర్శులు సమాచారం అందించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో యువత చెడు వ్యసనాలకు గురి కాకుండా వారిని క్రీడల వైపు మళ్లించే ఎందుకు సీఎం కప్ నిర్వహించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని గ్రామాల్లో నీ యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి వీసీ. ఖాజా మొయినుద్దీన్ పంచాయతీ కార్యదర్శులు, ఫిజికల్ డైరెక్టర్ ఎలియాస్ రావు, ఉపాధి హామీ పథకం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల
ప్రకటనల కోసం సంప్రదించండి
8074124190


# మంథనిలోని గంగాపురి వద్ద రోడ్డు భద్రత పై అవగాహన

వాస్తవం : మంథని




అరైవ్..అలైవ్ రోడ్డు భద్రత ఉత్సవాలలో భాగంగా ప్రజల్లో అవగాహన పెంపొందించడమే ప్రధాన ఉద్దేశ్యమని ముఖ్యఅతిథిగా పాల్గొన్న పెద్దపల్లి డిసిపి,రామగుండం ఎసిపి తెలిపారు.సోమవారం మంథని మున్సిపాలిటి పరిధిలోని గంగాపురి వద్ద ఎసిపి,ఎసిపి ఆధ్వర్యంలో వాహనదారులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా డిసిపి,ఎసిపి మాట్లాడుతూ...ప్రతి వ్యక్తి క్షేమంగా ఇంటికి చేరాలని,అతివేగం,మద్యం సేవించి వాహనం నడపదం,హెల్మెట్ లేకుండా,సీట్?బెల్ట్ ధరించకుండా,మొబైల్ ఫోన్ మాట్లడుతూ ఇట్టి కారణాల వల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని,వీటి నివారణకు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించవలసని,వేగ పరిమితులను గమనిస్తూ,ట్రాఫిక్ నియమాలు పాటించడం వల్ల ప్రాణాలను కాపాడుకోవచ్చని,అరైవ్ అలైవ్ అనేది కేవలం నినాదం మాత్రమే కాదని,అది ఒక జీవన విధానం. మన చిన్న నిర్లక్ష్యం కుటుంబాలకు అపారమైన నష్టం కలిగిస్తుందని మంథని డిసిపి,ఎసిపి వాహన దారులకు, యువతకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మంథని సిఐ రాజు ఎస్సై లు రమేష్,సాగర్ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు జోగిపేటలో మహిళా సంఘాలకు

# వడ్డీ లేని రుణాలు

హాజరుకానున్న మంత్రి దామోదర్

వాస్తవం : అందోల్

అందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలో మహిళా సంఘాలకు నేడు మంగళవారం వడ్డీ లేని రుణాల చెక్కులు పంపిణీ జేయనున్నట్లు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తెలిపారు. పట్టణంలోని శ్రీరామ కార్డెన్లో ఈరోజు 11 గంటలకు జరిగే కార్యక్రమానికి రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ హాజరవుతారని తెలిపారు. ఆయన చేతుల మీదుగా మహిళా సంఘాలకు చెక్కుల పంపిణీ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి మహిళా సంఘాల మహిళలు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొనాలని వారు తెలియపరిచారు.

# గుర్తించిన చెరువులు,రిజర్వాయర్ల అభివృద్ధికి చర్యలు

అటవీ శాఖతో కలిసి కార్యాచరణ

జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)



రాజన్న సిరిసిల్ల జిల్లాలో గుర్తించిన చెరువులు,రిజర్వాయర్ల (వెట్ల్యాండ్స్) సంరక్షణ, అభివృద్ధికి చర్యలు చేపట్టాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఈ సందర్భంగా అటవీ శాఖ, నీటి పారుదల, సంబంధిత అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ.. చెరువులు, రిజర్వాయర్ల (వెట్?ల్యాండ్స్)సహా జంగా నీరు నిల్వ ఉండే తడిసిన భూములు ప్రకృతి సమతుల్యతకు కీలకమని, ఇవి భూగర్భ జలాల పెరుగుదలకు, పర్యావరణ పరిరక్షణకు ఎంతో దోహదపడతాయని తెలిపారు. పలు వెట్?ల్యాండ్స్?ను గుర్తించి మ్యాపింగ్ చేసి, వాటి అభివృద్ధి కోసం అటవీ శాఖకు ప్రతిపాదనలు పంపించాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో పరిశీలించాలని సూచించారు. ఎంపిక అయిన జలవనరులను అభివృద్ధి, మరమ్మత్తు పనులను చేస్తారని పేర్కొన్నారు. దీంతో పక్షులు, జంతువులకు ఉపయోగపడుతుందని తెలిపారు. అలాగే పర్యాటక రంగం అభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు.ఈ సమావేశంలో జిల్లా అటవీ శాఖ అధికారి బాలమణి, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, డీఆర్డీఓ గీత, జిల్లా నీటి పారుదల శాఖ అధికారి కిశోర్ కుమార్,ఈఈలు సంతు ప్రకాశ్,ప్రశాంత్, డీఈలు, ఏఈలు,కల్పన,తదితరులు పాల్గొన్నారు.

మహామండపం పనులను పరిశీలించిన

# ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



వాస్తవం : వేములవాడ

శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా రాజన్న ఆలయంలో నిర్మాణంలో ఉన్న మహామండపం రాఫ్టింగ్ ఫౌండేషన్ పనులను ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ సోమవారం పరిశీలించారు.ఈ సందర్భంగాజరుగుతున్న పనుల నాణ్యత,పురోగతిపై అధికారులతో చర్చించారు.నిర్దేశిత గడువులోపు పనులు వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.ఆలయ అభివృద్ధి పనుల్లో ఎలాంటి నిర్లక్ష్యం చోటు చేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.కాగా సోమవారం సమ్మక్క సారలమ్మ గద్దెల పునర్నిర్మాణం చేసి ప్రారంభించిన సందర్భంగా వేములవాడ రాజన్న ఆలయంలో జరుగుతున్న పనులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా విప్ ని అడిగి తెలుసుకున్నారు.

# శ్రీ లక్ష్మి ఎరువుల దుకాణం ముందు రైతుల ఆందోళన

నకిలీ ఎరువులు అమ్మారని రైతులు అగ్రహం

నష్ట పరిహారం ఇవ్వాలంటూ రైతులు డిమాండ్

వాస్తవం : ఎల్లారెడ్డిపేట



ముస్తాబాద్ మండలం అవునూరు గ్రామంలోని శ్రీ లక్ష్మి ఎరువుల దుకాణం ముందు సోమవారం మధ్యాహ్నం రైతులు ఆందోళనకు దిగారువ్యాపారి రాములు గుప్తా నకిలీ ఎరువులు అమ్మారని రైతులు ఆరోపిస్తూ అగ్రహం వ్యక్తం చేశారు, రాములు గుప్తా నకిలీ దుక్కి మందు బస్తా 1450 రూపాయల చొప్పున విక్రయించగా కొనుగోలు చేసుకొని వెళ్లి అది వరి పోలానికి చల్లినప్పటికీ వరి ఎదుగుదల లేదని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు, కొండాపురం గ్రామానికి చెందిన రైతులు ఫర్టిలైజర్ షాపు వద్దకు వెళ్లి షాపు యజమాని రాములు గుప్తా ను నిలదీశారు,తమ డబ్బులు తమకు ఇవ్వాలని రైతులు ఆందోళనకు దిగారు,ఆందోళన విరమించుకోవాలని వ్యాపారి రైతులకు నచ్చజెప్పి ఒక్కొక్కరికి 800 రూపాయల చొప్పున సుమారు 50 మందికి పంపిణీ చేశారు, ఈ విషయం తెలుసుకున్న అవునూర్ గ్రామానికి చెందిన మరికొంతమంది రైతులు తమకు కూడా డబ్బులు ఇవ్వాలని వ్యాపారిని నిలదీశారు, అంతేకాకుండా మండల వ్యవసాయ అధికారి అనూష జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగంకు వ్యాపారి నకిలీ మందులు విక్రయించాడని ఫిర్యాదు చేశారు,రైతుల ఫిర్యాదు మేరకుజిల్లా,మండల వ్యవసాయ పోలీసు,రెవిన్యూ అధికారులు అవునూరు గ్రామానికి వెళ్లి పంటలను పరిశీలించారు,రైతులు ఆరోపించినట్లు పంట పొలాల ఎదుగుదల లేదని అధికారులు గుర్తించిఫర్టిలైజర్ షాపులో అమ్మకాలు జరుపకూడదని,15 రోజుల్లో షాపు లైసెన్స్ రద్దు చేస్తామని జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం వెల్లడిస్తూ ఆదేశాలు జారీ చేశారు,

సీనియర్ జర్నలిస్ట్
మాడసాని కృష్ణా రెడ్డి
సంపాదకత్వం,సారధ్యంలో
నీతిని వీడకుండా
నిజాన్ని కప్పిపుచ్చకుండా
ఉన్నది ఉన్నట్లుగా
5యేండ్లుగా
నిరాటంకంగా వెలువడుతూ
రెండు తెలుగు రాష్ట్రాల్లో
అశేష పాఠకాదరణ పొందిన
నిఖార్సయిన
తెలుగు డిజిటల్ దినపత్రిక
వాస్తవం మీడియాకు
ఖాళీల మేర విలేకర్లు కావలెను
విలేకర్లు కావలెను
వివరాలకు..
9618616110
8074124190
వాస్తవం డెయిలీ.ఇన్
ఉన్నది ఉన్నట్లుగా
డిజిటల్ పత్రిక

జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల
ప్రకటనల కోసం సంప్రదించండి
8074124190

# చెప్పడానికేనా....వేమూరి నీతులు?

**మంత్రులపై కథనాల వెనక మర్మం ఏంటి?**
**తప్పుడు కథనం అయితే ఎన్టీవీ యజమానిని అరెస్ట్ ఎందుకు చేయలేదు**
**కట్టుకథ అయితే ఆంధ్రజ్యోతి రాధకృష్ణపై చర్యలు ఉంటాయా?**
**సహచర మంత్రులపై కథనాలు వస్తుంటే సీఎం కౌంటర్ ఇవ్వరా?**
**కార్పోరేట్ మీడియాలకు మోకరిల్లితే అంతే మీడియాలు,నేతల కొట్లాటలో కాంగ్రెస్ ఔట్?**

..............................

మంత్రి కోమటిరెడ్డి..మహిళా ఐఏఎస్‌లపై ఎన్టీవీలో ప్రసారమైన కథనంపై ఆంధ్రజ్యోతి సంస్థల ఎండీ వేమూరి రాధాకృష్ణ ఓ బాంబు పేల్చారు.తాజాగా ఆయన రాసిన కొత్తపలుకులో ఈ వివాదంలోకి తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్కని లాగారు.నైని బొగ్గు బ్లాకులను దక్కించుకోవడం కోసమే ఎన్టీవీలో రోత కథనం ప్రసారం అయిందంటూ వేమూరి రాధాకృష్ణ రాయడం కలకలం రేపుతోంది.నైని బొగ్గు బ్లాకును దక్కించుకుని వందల కోట్ల రూపాయలను కొట్టివేయడంలో ఎన్టీవీ యజమాని అల్లుడుకు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అడ్డుగా ఉన్నాడని అందుకే మంత్రి కోమటిరెడ్డిని దెబ్బతీయడానికి ఓ అనైతిక కథనాన్ని అల్లారని ఆంధ్రజ్యోతి ఎండీ వేమూరి రాధాకృష్ణ రాశారు.ఈ వ్యవహారంలో ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఎన్టీవీ యాజమాన్యానికి నైని బొగ్గు బ్లాకును కట్టబెట్టడానికి యత్నించారనే ఆరోపణలు చేశారు. రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి..మహిళా ఐఏఎస్‌లపై ఎన్టీవీలో ప్రసారం అయిన కథనంతో మనస్థాపం చెందిన ఓ మహిళా ఐఏఎస్ ఆత్మహత్యా యత్నానికి పాల్పడిందని..దీంతో సీఎం రేవంత్ రెడ్డికి తెలియకుండానే అధికారులు సిట్ ఏర్పాటు చేశారని ఇది ఓ అసాధరణ విషయమని తన కథనంలో వేమూరి రాధాకృష్ణ రాసుకొచ్చారు.అలాగే పత్రికా స్వేచ్ఛ,జర్నలిజం విలువలు,నీతి నియమాలు,కట్టుబాట్లు వంటి అనేక అంశాలను వేమూరి వారు తన కథనంలో సెలవిచ్చారు.మంత్రి కోమటిరెడ్డి విషయంలో ఎన్టీవీ కథనం అత్యంత దుర్మార్గం. ఇందులో ఎలాంటి సందేహం లేదు.ప్రతీ ఒక్కరూ ఖండించాల్సిందే.పెద్ద మీడియాలు,కార్పోరేట్ మీడియాలకు రాజకీయ పార్టీలు,నేతలు మోకరిల్లితే పరిస్థితి ఎంత దారుణంగా తయారవుతుందో ఎన్టీవీ కథనం ఓ చక్కని ఉదాహరణ.ఈ వ్యవహారంలో ఇప్పుడు ఆంధ్రజ్యోతి ఎండీ వేమూరి కథనం మరింత రచ్చకు దారితీసింది.అసలు కోమటిరెడ్డి వెంకటరెడ్డి విషయంలో ఎన్టీవీలో ఎందుకు కథనం ప్రసారం అయింది? యాధృచ్ఛికంగా అయిందా? ఏదైనా కుట్రపూరితంగా ఈ కథనం ప్రసారం అయిందా? అనే విషయం తేలాలంటే అందులో పనిచేసే ఉద్యోగులను అరెస్ట్ చేస్తే సరిపోదు.ఆ సంస్థ యజమానిని అరెస్ట్ చేసి విచారణ చేస్తే అసలు విషయం బయటకు వస్తుంది.కానీ ఆ దిశగా ఎందుకో ప్రభుత్వం ప్రయత్నించలేదు.దీంతో ఈ వ్యహారం వెనక ఎవరో ఉన్నారనే అనుమానాలు ఉన్నాయి.తన మాట వినని మంత్రులని అణగదొక్కడానికి సీఎం రేవంత్ రెడ్డే ఇలాంటి కథనాలను తన అనుకూల మీడియాల ద్వారా చేయిస్తున్నాడనే ఆరోపణలు ప్రత్యర్థి పార్టీల నుంచి బలంగా విన్పిస్తున్నాయి. సీఎం రేవంత్ రెడ్డితో సదరు ఎన్టీవీ యజమానికి సాన్నిహిత్యం ఉందనే విషయం బాగా ప్రజల్లోకి వెళ్ళడంతో సీఎం రేవంత్‌కి తెలియకుండా ఇదంతా జరిగి ఉంటుందా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.సరే ఏది నిజమో..ఏది అబద్ధమో తేలాలంటే ఎలాంటి ఆధారాలు లేకుండా ఓ అనైతిక కథనం వండివార్చడంపై సదరు ఎన్టీవీ యాజమాన్యం క్షమాపణలు కోరడం చూస్తే ఈ వ్యవహారంలో తమ దగ్గర ఎలాంటి ఆధారాలు లేవని ఒప్పుకున్నట్లయింది.మరి అలాంటప్పుడు ఇందుకు కారణమైన యజమానిని విచారించకుండా ఉద్యోగుల అరెస్ట్‌లతోనే సరిపెట్టుకోవడం అనుమానాలకు ఆస్కారమిచ్చింది.ఈ వివాదంతో రేవంత్ సర్కార్‌కి తీరని డ్యామేజ్ ఏర్పడి సర్కార్ పరువు నవ్వులపాలయింది.ఈ వివాదం సద్దుమణగక మునుపే ఇప్పుడు ఆంధ్రజ్యోతి ఎండీ వేమూరి రాధాకృష్ణ వేలుపెట్టడం మరింత రచ్చకు దారితీసింది.నైని బొగ్గు బ్లాకుల వ్యవహారమే ఈ రోత కథనానికి కారణమని వేమూరి తన కథనంలో రాయడంతో ఇప్పుడు రేవంత్ సర్కార్‌లో ఉపముఖ్యమంత్రిగా ఉన్న మల్లు భట్టి విక్రమార్క ఈ వ్యవహారంలోకి రావాల్సి వచ్చింది.అసలు మంత్రి కోమటిరెడ్డి వెంకటర్‌రెడ్డి వ్యవహారంకన్నా ముందు మరో మంత్రి పొన్నం ప్రభాకర్ మీద కూడా దుష్ప్రచారం బాగా జరిగింది.గతంలో మంత్రి కొండా సురేఖ విషయంలో కూడా రచ్చరచ్చ జరిగిన విషయం తెల్సిందే.

### మంత్రుల మీద వరుస వివాదాల కథనాలు?

ఇలా వరుసగా మంత్రులు వివాదాల వలయంలో చిక్కుకోవడం గమనార్హం.అయితే ప్రత్యర్థి రాజకీయ పార్టీలు సహజంగా అధికార పార్టీని దెబ్బతీయడానికి అనేక ఆరోపణలు,విమర్శలు చేస్తుండటం సహజం.కానీ ఇక్కడ స్వంత పార్టీనేతలు,మంత్రుల మీదనే స్వంత పార్టీ నేతలే వ్యూహాత్మకంగా మీడియాలను అడ్డుపెట్టుకుని దెబ్బతీసే రాజకీయాలు చేస్తున్నారనే ప్రచారం జోరుగా సాగుతోంది. ఇందులో నిజానిజాల సంగతి ఎలా ఉన్నా ఇలాంటి కుతంత్ర రాజకీయాలతో రేవంత్ సర్కార్ ప్రభ ప్రజల్లో పూర్తిగా మసకబారు తోంది.ప్రత్యర్థి పార్టీలకు అస్త్రాలను స్వయంగా అందిస్తోంది.కార్పోరేట్ మీడియాలు, నక్కజిత్తుల మీడియాల వలలో చిక్కితే సర్కార్ ఎలా బద్నాం అవుతుందో తెలంగాణ రాజకీయ పరిణామాలను చూస్తుంటే అర్థమవుతుంది.ప్రజల్లో ప్రభుత్వంపై వ్యతిరేకతను స్వయంగా ఎలా కొని తెచ్చుకోవచ్చో రేవంత్ పాలనా తీరునే చూస్తే అర్థమవుతుంది.తన క్యాబినెట్‌లో ఉన్న స్వంత మంత్రుల మీద తీవ్రమైన ఆరోపణలు వచ్చిన సందర్భంలో వాటికి సరియైన కౌంటర్ ఇవ్వడంలో రేవంత్ రెడ్డి పూర్తిగా విఫలమ య్యారనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది. మంత్రులు,ఎమ్మెల్యేల మీద ఏదైనా ఆరోపణలు వచ్చే సందర్భంలో వివరణ కోసం తనని సంప్రదించాలని ఆ తర్వాతనే వార్తలు రాయాలంటూ సీఎం రేవంత్ రెడ్డి ఖమ్మం సభలో చెప్పడం వింతగా ఉంది.అంటే ఏదైనా ఆరోపణలు వస్తే సీఎం రేవంత్ రెడ్డికి ఫోన్‌చేసి అయ్యా..మీ మంత్రి..మీ ఎమ్మెల్యే మీద ఈ ఆరోపణలు వస్తున్నాయి..మా పత్రికలో కథనం రాయమంటారా? అని రేవంత్ అనుమతి తీసుకోవాలా? అలా అనుమతి కోసం ప్రయత్నిస్తే ఎంతమందికి సీఎం అందుబాటులోకి వస్తారు?అది వీలయ్యే వ్యవహారమేనా? ఆయన ప్రతిస్పందించేది మళ్ళీ ఇదే రాధాకృష్ణ, ఎన్టీవీ నరేంద్రచౌదరి,ఈనాడు కిరణ్‌లకు తప్ప సామాన్యు లకు ఆ అవకాశం ఉంటుందా? అంటే ఎవరైనా ఔనని చెప్పగలరా? మరి తన క్యాబినెట్ మంత్రుల మీద ఆరోపణలు వచ్చిన సందర్భంలో గట్టి కౌం టర్ ఇవ్వకుండా ఇలా అమలుకాని తూతూ మం త్రం ప్రసంగాలు చేయడం రేవంత్‌కే చెల్లింది. అసలు ఇలా తన సీనియర్ మంత్రుల మీద ఆరోప ణలు రావడం వెనక రేవంతే ఉన్నారనే ప్రచారం పైన కూడా రేవంత్ ఇంతవరకూ సరియైన వివరణ ఇవ్వకపోవడం గమనార్హం. ఇప్పుడు ఉపముఖ్య మంత్రి మల్లు భట్టివిక్రమార్కపై కథనం రాసిన ఆంధ్ర జ్యోతి ఎండీ వేమూరి రాధాకృష్ణ సరిగ్గా మూడు నెలల క్రితం ఇదే ఆంధ్రజ్యోతిలో ఓ కథనం రాశారు.సీఎం రేవంత్ రెడ్డి బాగా పరిపాలన చేస్తున్నా..ఆయన మాట సహచర మంత్రులు వినడం లేదని,ఆయనకు ఢిల్లీ అధిష్టానం సరియైన సహకా రాన్ని అందించలేకోతోందని కథనం రాశారు.సీఎం రేవంత్ రెడ్డికి అడుగడుగునా సహచర మంత్రులు, సీనియర్ నేతలు అడ్డుపడుతున్నారని అసలు ఆయ నని లెక్కేచేయడం లేదని ముఖ్యమంత్రిగా రేవంత్ విఫలం చెందుతున్నారని ఆయన సీఎం కుర్చీకి ఎసరుపెడుతున్నారని ఆంధ్రజ్యోతి ఎండీ వేమూరి రాధాకృష్ణ తన కథనంలో తెగ బాధపడ్డారు.తర్వాత ఇటీవల నూతన సంవత్సర వేళ సీఎం రేవంత్ రెడ్డే స్వయంగా ఆంధ్రజ్యోతి ఎండీ వేమూరి రాధాకృష్ణ ఇంటికి వెళ్ళి ఆయనకు నూతన సంవత్సర శుభా కాంక్షలు చెప్పడం అందరినీ ఆశ్చర్యపర్చింది.ఒక రాష్ట్ర సీఎం స్వయంగా ఓ మీడియా అధిపతి దగ్గరికి వెళ్ళి నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పడం ఏంటనే ప్రశ్న సర్వత్రా విన్పించింది.ఎన్నో మీడియాలు, ఎందరో నిజాయితీపరులైన సామాన్య జర్నలిస్టులు ఉండగా కేవలం ఆంధ్రజ్యోతి ఎండీ రాధాకృష్ణకే సీఎం రేవంత్ శుభాకాంక్షలు చెప్పాలని ఎలా అన్పించింది? అందులో ఉన్న మతలబు ఏంటనే అనుమానాలు కూడా విన్పించాయి. ఆ భేటీ తర్వాత ఇప్పుడు అదే ఆంధ్రజ్యోతిలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు నైనీ బొగ్గు బ్లాకుల విషయాన్ని ముడిపెడుతూ కథనం వస్తే అనేక అనుమానాలు రాకమానవు.ఇదే విషయాన్ని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అనడం గమనార్హం.తనపై వేమూరి రాధకృష్ణ పిట్టకథ,కట్టుకథ అల్లారని ఆయన ఎక్కడ కూర్చుని ఈ కథనం రాశారని? దీని వెనక ఎవరున్నారని త్వరలో తేలుస్తానని అనడం గమనార్హం. అంటే ఆంధ్రజ్యోతి ఎండీ వేమూరి రాసిన కథనం దురుద్దేశపూరిత కథనం అని,దాని వెనక ఎవరో ఉండి రాపించారని అనుమానిస్తున్నారని ఆయన మాటల ద్వారా తెల్సిపోతుంది.అంటే అటు ఎన్టీవీలో వచ్చిన కథనం...ఇటు ఆంధ్రజ్యోతిలో వచ్చిన కథనాల వెనక ఎవరో ఉన్నారని? ఆ ఉన్నది ఎవరు? అనే చర్చ సర్వత్రా ఉంది.మీడియాలు,మీడియాలు కొట్లాడుకుంటూ తమని మధ్యలోకి లాగుతున్నారని సీఎం రేవంత్ రెడ్డి అనడం పూర్తిగా హాస్యాస్పదం. మీడియాలు,మీడియాలు కొట్లాడుకుంటూ తమని అనవసరం లాగుతున్నప్పుడు మీరెందుకు మౌనంగా ఉంటున్నారు.ఎన్టీవీలో తప్పుడు కథనం ప్రసారం అయినప్పుడు అక్కడి ఉద్యోగులను అరెస్ట్ చేసి చేతులు దులుపుకుని సదరు యజమానిని ఎందుకు అరెస్ట్ చేయలేదు.ఇప్పుడు ఆంధ్రజ్యోతిలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మీదనే తప్పుడు కథనం ప్రసారం అయిందని మీరంటున్నప్పుడు ఆ కథనం స్వయంగా రాసిన వేమూరి రాధాకృష్ణని ఎందుకు అరెస్ట్ చేయరు? ఇలా ఏదైనా చిన్న జర్నలిస్టు లేదా చిన్న మీడియాల ప్రతినిధులు రాసి ఉంటే ఊరుకునేవారా? వారిని కేసులతో వేధించకుండా ఉండేవారా? ఈ సమాధానాలకు రేవంత్ సర్కార్ సరియైన సమాధానాలను ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత ఉంది.అలా జరగనంతవరకూ అనేక అనుమానాలు.. ఆరోపణలు వస్తూనే ఉంటాయి.ఆరోపణలు, అనుమానాల సంగతి ఎలా ఉన్నా..ఇలాంటి వ్యవహారంతో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పరువు పూర్తిగా గంగలో కల్సిపోతోంది.పదేండ్ల బీఆర్ఎస్ పాలన తర్వాత దక్కిన సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకోకుండా ఇలాంటి కార్పోరేట్ మీడియాల వలలో చిక్కి స్వంత పార్టీనే డ్యామేజ్ చేసుకోవడం పూర్తిగా పార్టీని వినాశనం చేసే చర్యగానే మిగిలిపోతుందని పలువురు పార్టీ నేతలు అభిప్రాయపడుతున్నారు. వాస్తవానికి కార్పోరేట్ మీడియాల్లో వస్తున్న కథనాల వెనక ఎవరున్నారు? స్వంతపార్టీ నేతలా? ప్రతిపక్ష పార్టీ నేతలా? లేక మీడియాల స్వలాభాపేక్షనా? అనే విషయాల మీద అనేక అనుమానాలున్నాయి. ఈ అనుమానాలను నివృత్తి చేయకపోతే నష్టపోయేది పూర్తిగా కాంగ్రెస్ పార్టీనే. ఇప్పటికైనా పార్టీ అధిష్టానం రాష్ట్ర మంత్రుల మీద వస్తున్న కథనాల వెనక ఉన్న మర్మం ఏంటని ఆరా తీయకపోతే రానున్న రోజుల్లో భారీ మూల్యం చెల్లించకతప్పదు.




### ఆంధ్రజ్యోతి ఎండీ వేమూరి నీతులు ఇతరులకేనా?

ఇక ఆంధ్రజ్యోతి ఎండీ వేమూరి రాధాకృష్ణ కథనం గురించి చర్చలోకి వద్దాం..నైని బొగ్గు బ్లాకులను దక్కించుకోవడానికే ఎన్టీవీ రోత కథనం అని వేమూరి చెప్పడంలో నిజం ఉండొచ్చు.. ఉండకపోచ్చు. ఒకవేళ ఆ కథనంలో నిజం ఉండి ఉంటే అందుకు వేమూరి రాధాకృష్ణని అభినందించాల్సిందే.ఒకవేళ ఏదో కుట్రపూరితంగా ఇలాంటి కథనం వండివార్చినట్లయితే ఖచ్చితంగా వేమూరి మీద చర్యలు తీసుకోవాల్సిందే.మరి ఆ దిశగా రేవంత్ సర్కార్ ఉపక్రమిస్తుందా? లేక ఉత్తుత్తి కంటితుడుపు చర్యలు, ప్రకటనలతో సరిపెట్టుకుంటుందా? అనేది త్వరలో తేలిపోతుంది.ఇక జర్నలిజం..విలువలు..కట్టుబాట్ల గురించి వేమూరి రాధాకృష్ణ చక్కగా తన కథనంలో నీతులు చెప్పారు.అయితే ఆ నీతులు తమకు వర్తించవని వేమూరి చాలా సందర్భాల్లో నిరూపించారు. అసలు ఆంధ్రజ్యోతి సంస్థని ఎంతకి కొనుగోలు చేశారు? కొనుగోలు చేసే సమయంలో ఎంత పెట్టుబడి పెట్టారు?అసలు అంత డబ్బు మీదగ్గర ఆరోజుల్లో ఎక్కడ నుంచి వచ్చింది? అసలు ఆంధ్రజ్యోతి పత్రిక ఎలా లాభాల్లోకి వచ్చింది? వస్తే ఎంత లాభాల్లో ఉంది? అసలు పత్రికా రంగంలో లాభాలు వస్తాయా? సైకిల్ మీద తిరిగే వేమూరి రాధాకృష్ణకి వేలకోట్ల సామ్రాజ్యాన్ని ఎలా సృష్టించగలిగారు? పవర్ ప్రాజెక్టులు ఎలా వచ్చాయి? ఇలా అనేక ప్రశ్నలకు ఇప్పటికీ వేమూరి రాధాకృష్ణ దగ్గర సమాధానం ఉండదు.ఒకప్పుడు కిరోసిన్‌ని దొంగతనంగా అమ్ముకునేవాడినని,సైకిల్ మీద తిరిగేవాడినని తనే స్వయంగా చెప్పుకున్న వేమూరి రాధాకృష్ణ వేలకోట్ల సంస్థని ఎలా స్థాపించగలిగారు? అనే ప్రశ్న ఉంది.ఇదంతా నీతిగా,నిజాయితీగా జర్నలిజం చేయడంతోనే సాధ్యమైందా? జర్నలిజంలో రాధాకృష్ణది ఏ పక్షం కాదా? ఎవరికీ కొమ్ముకాయరా? ఉన్నది ఉన్నట్లుగా రాస్తారా? తన టీవీలో వేసే అన్ని కథనాలు నైతికమైనవేనా? తప్పుడు కథనాలు అసలు లేవా? చంద్రబాబుకు కొమ్ముకాయరా? వైఎస్ కుటుంబం మీద ద్వేషపూరిత కథనాలు వేయలేదా? ఇలా సవాలక్ష ప్రశ్నలకు వేమూరి రాధాకృష్ణ సమాధానం చెప్పగలరా? అదేవిధంగా మాజీ గవర్నర్ ఎన్డీ తివారీ రాసలీలలంటూ తన టీవీలో ప్రసారం చేయడం నైతికమేనా? అసలు ఆ వీడియోలు తనే స్వయంగా సేకరించినవా? లేక ఎవరైనా తమకు అందించారా? అనేది రాధాకృష్ణ వచ్చే వారమైనా తన కథనంలో రాయాలి. జర్నలిజంలో నీతి సూక్తులు ప్రతీ ఒక్కరూ చెబుతారు.అవి ఇతరులకి మాత్రమేనని తమకు కాదని వేమూరి వారి కథనాలను,టీవీ ప్రసారాలను చూస్తే తెల్సిపోతుంది.మాజీ మంత్రి పరిటాల రవిని వైఎస్ రాజశేఖర్ రెడ్డి సీఎంగా ఉన్న సమయంలో హత్య చేస్తే ఆ హత్యకు నాటి సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి కుమారుడు వైఎస్ జగన్‌కి లింకు పెడుతూ..‘ ఆ గన్..జగన్‌దేనా? అని హెడ్డింగు పెట్టి క్షణాల్లో స్పెషల్ ఎడిషన్ తీయడం ఏ జర్నలిజమో వేమూరివారు చెప్పాలి.విచారణ జరగక మునుపే..నిందితులెవరో తేలకముందే ఓ సీఎంకి బురద అంటించడానికి, ఎలాంటి సంబంధం లేని వ్యక్తిని ఇరికించడానికి ఆ గన్ జగన్‌దే అంటూ తీసిన ప్రత్యేక ఎడిషన్ ఎవరికోసమో? ఎవరి లాభం కోసమో? ఎవరి మీద ద్వేషంతోనే సరియైన వివరణ ఇచ్చే ధైర్యం వేమూరి రాధాకృష్ణకు ఉంటే నిజంగా ఆయన చెప్పే నీతి సూక్తులు నిజం అనుకోవచ్చు.ఇక ప్రతీ వారం తన టీవీలో ఎవరినో ఒకరిని కూర్చుండబెట్టి అవసరం లేకున్నా వైఎస్ జగన్, వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రస్తావన తీసుకొచ్చి వారి ఇమేజ్‌ని డ్యామేజ్ చేయాలని చూసే జర్నలిజంలో ఏం నైతికతతో ఉందో వేమూరి వారు చెప్పాలి.అదిగో చంద్రబాబు,ఇదిగో లోకేష్, అదిగో దేవాంశ్ అంటూ నిత్యం ఎవరి భజనలో ఆంధ్రజ్యోతి పత్రిక వెలుగుతుందో అది ఏ నిఖార్సయిన జర్నలిజమో రాధకృష్ణకే ఎరుక.తెలంగాణోద్యమ సమయంలో తెలంగాణవాదాన్ని,తెలంగాణ ప్రజాప్రతినిధులను హేళన చేయడం ఏ విలువలతో కూడిన పాత్రికేయమో వేమూరి రాధాకృష్ణ సెలవివ్వాలి.మీడియాల ఎండీల ఒత్తిడికి తలొగ్గి ఏది పడితే అది ప్రసారం చేయరాదు..ఎండీలు చెప్పినా ఉద్యోగులు వినరాదని మా సంస్థలో అలాంటి గొప్ప జర్నలిజమే చేస్తామని వేమూరి రాధాకృష్ణ నీతులు చెప్పడం బాగానే ఉంది.కానీ ఆ నీతులన్నీ వట్టివనే సంఘటన ఒక్కసారి గుర్తుచేసుకోవాలి.. మాజీ మంత్రి పరిటాల రవి హత్య జరిగిన క్షణాల్లోనే ఆ గన్ జగన్‌దే అంటూ తీసిన ప్రత్యేక సంచికపైన అప్పుడు సెంట్రల్ డెస్క్‌లో ఉన్న ఓ జూనియర్ సబ్‌ఎడిటర్ స్పందించారు. మహాత్మా గాంధీ చనిపోయినప్పుడు ఓ ప్రముఖ పత్రికలో చిన్న కథనం ఇచ్చారని, ఇప్పుడు ఓ ఫ్యాక్షన్ నేత చనిపోతే ఇలా ప్రత్యేక సంచిక ఇవ్వడం ఏంటి? పైగా ఎలాంటి ఆధారాలు లేకుండా ఎలాం టి విచారణజరగక మునుపే ఇలాంటి కథనం ఇవ్వడం ఏంటని? మాకు ఆంధ్రజ్యోతి జర్నలిజం తరగతుల్లో నీతులు చెప్పారు కదా? ఇప్పుడు ఇలా చేస్తున్నారేంటని అక్కడ సెంట్రల్ డెస్క్‌లో ఉన్న ఆ జూనియర్ సబ్‌ఎడిటర్ పక్కనున్న సీనయర్లతో చర్చించడం నచ్చని వేమూరి రాధాకృష్ణ ఏకంగా ఆ జూనియర్ సబ్‌ఎడిటర్‌ని వెంటనే ఉద్యోగంలో నుంచి తొలగించడం మర్చిపోవడం విడ్డూరం.ఇప్పుడు తమ సంస్థలో ఎండీలు చెప్పినా వినకుండా కథనాలను ప్రసారం చేస్తారని,లేదంటే నిలిపేస్తారని,మా సంస్థలో అలాంటి సంప్రాదయమే ఉందని చెప్పడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లే అవుతుంది తప్ప ఇంకొకటి కాదు.వాస్తవానికి ఆంధ్రజ్యోతిని కొత్తగా ఏర్పాటు సమయంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాదయాత్రకు బాగా ప్రాధాన్యం ఇచ్చి ప్రజల్లో పత్రిక సర్క్యులేషన్ పెంచుకున్నారు.అనంతరం వైఎస్ సీఎం అయిన తర్వాత పత్రికల అధిపతులు,సంపాదకులతో జరిగిన సమావేశంలో నాడు వైఎస్ రాజశేఖర్ రెడ్డిని గొంతెమ్మ కోర్కెలు కోరిన సందర్భంలో వైఎస్ పట్టించుకోకపోవడంతో సాయంత్రం ఆఫీసులో అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి నేటి నుంచి వైఎస్ వ్యతిరేక కథనాలు వేయాలంటూ వేమూరి ఊగిపోయిన విషయం నిజంకాదా?ఒకవేళ అలా జరిగి ఉంటే అది నైతికమైన జర్నలిజమేనా? ఇప్పుడు ఎన్టీవీలో రోత కథనం అయితే నాడు పరిటాల రవి హత్య తర్వాత జరిగిన ఆంధ్రజ్యోతి ప్రత్యేక కథనం కూడా రోత కథనమే అవుతుంది.ఇక ప్రతీసారీ ఎన్నికల సమయంలో ఫేక్ సర్వేల పేరుతో ఆంధ్రజ్యోతిలో వేసిన సర్వేలన్నీ ఎవరు మేలుకోసమే తెల్సిందే కదా? ఇంత పెద్ద నెట్‌వర్క్ అంటూ ఏనాడు సరియైన ఖచ్చితమైన సర్వేలు ఆంధ్రజ్యోతిలో ప్రచురించారో వేమూరి వారు చెప్పాలి.ప్రజల అభిప్రాయాలను ఒక్క పర్సెంటేజ్ అయినా మార్చాలనే దురుద్దేశ్యంతో కథనాలు,తప్పుడు సర్వేలు వేసిన చరిత్రలు మర్చిపోవడం విచారకరం. అదే విధంగా పోటీ మీడియాల ఆర్థిక మూలాలను దెబ్బతీయాలని గతంలో టీవీ5,సూర్య,సాక్షి వంటి మీడియాల మీద కథనాలు రాయడం ఏ నైతికతో అర్థం కాదు.‘అరగుండు ఆయిల్ జిడ్డు’ అంటూ న్యూజెన్ ఆయిల్ మీద బ్యానర్ కథనం ఇవ్వలేదా? ఇది టీవీ5 యాజమాన్య ఆర్థిక మూలాలను దెబ్బతీసే చర్యకాదా? ఇక నూతన ఒరవడితో వచ్చిన సూర్య పత్రికని ఆర్థికంగా దెబ్బతీయాలనే ఉద్దేశ్యంతో ఆ సంస్థ యాజమాన్య భూముల మీద కథనాలు రాయడం ఏ జర్నలిజమో వేమూరి వారు చెప్పాలి? ఇక సాక్షి మీడియా మీద ఎన్ని కథనాలు,ఆ సంస్థ యజమానులు వైఎస్ భారతి మీద ఎలాంటి కథనాలు ప్రసారం అవుతున్నాయో అది ఏ జర్నలిజమో వేమూరి రాధాకృష్ణ సెలవివ్వాలి.ఇక చంద్రబాబు నాయుడికి ఎన్టీఆర్ ఆరోగ్య పథకం తీసేయాలంటూ సలహా ఇచ్చే సందర్భంలో లీక్ అయిన వీడియోలు ఏ జర్నలిజానికి దర్పణమో రాధాకృష్ణ చెప్పగలిగితే ఆయన చెప్పే నీతులన్నీ ప్రతీ ఒక్కరూ తప్పక ఆచరిస్తారు.అలా కాకుండా ఎన్ని నీతులు చెప్పినా..ఎన్ని కథనాలు రాసినా అవన్నీ ఎవరి ప్రయోజనం కోసమో అనే అనుమానాలు ప్రజల్లో ఉంటూనే ఉంటాయి.ఇప్పుడు నైనీ బొగ్గు కథనంలో నిజానిజాల సంగతి ఎలా ఉన్నా..వేమూరి రాధాకృష్ణ నీతిపలుకులు పలకడం అవి ఎవరి ప్రయోజనం కోసమో..మరెవరిని దెబ్బతీయడానికో అనే అనుమానాలు బలంగా ఉన్నాయి.నీతిని వీడి..నిజాన్ని కప్పి..స్వామి సేవచేసే జర్నలిస్టుకన్నా ‘ఇంకొకరు’ మేలు అని ప్రసిద్ధ పాత్రికేయులు నార్ల వెంకటేశ్వర రావు సెలవివ్వడం ఇప్పుడు జరుగుతున్న పరిణామాలను ముందు చూపుతో అర్థం చేసుకుని చెప్పినవే కావచ్చు.





### జర్నలిజం పతన పాపం అందరిదీ...

ఇప్పుడు జర్నలిజం అంటే మీది ఏ పార్టీ అనే పరిస్థితి ఉంది.అంతలా పార్టీల నీడలో పాత్రికేయ వృత్తి అక్షరాలను దిద్దుకుంటోంది.ఇలాంటి పరిస్థితి రావడానికి అన్ని మీడియాలది,అన్ని పార్టీలది పాపమే.స్వతంత్రంగా వ్యవహరించాల్సిన మీడియాలకు మోకరిల్లి వారిని ఓ మాఫియాల మాదిరిగా తయారు చేసిన ప్రతీ రాజకీయ నాయకుడు పార్టీలు అనుభవించాల్సిందే.ఇక ప్రజలకు ప్రభుత్వాలకు మధ్య వారధిగా ఉండాల్సిన మీడియాలు పార్టీల మీడియాలుగా మారుతూ తప్పుడు కథనాలను వండివార్చుతూ జర్నలిజాన్నే నమ్మని దుస్థితిని తీసుకు రావడంలో నేటి అన్ని అగ్రశ్రేణి కార్పోరేట్ మీడియాలకు వాటా ఉంది.అటు పార్టీలు,ఇటు కార్పోరేట్ మీడియాల నడుమ స్వతంత్రంగా నిజాయితీగా నిఖార్సుగా పత్రికల నిర్వహణ చేపట్టే పాత్రికేయులకు మనుగడే లేకుండా పోయింది. ఇప్పటికైనా ఏది జర్నలిజం? ఎవరిది వ్యాపారం? ఎవరిది నిఖార్సయిన పాత్రికేయం? ఎవరిది ప్రలోభ పాత్రికేయం అనే విషయాల్లో ప్రజల్లో అవగాహన పెరగాలి.అప్పుడే ఫోర్త్‌ఎస్టేట్‌గా పిలవబడే నిజమైన పాత్రికేయం బతకగల్గుతుంది.లేదంటే ఇలాంటి పరిస్థితే ఉంటుంది.ఒకరిమీద ఒకరు కథనాలను వండివార్చుకోవడానికి మాత్రమే మీడియాలు ఉపయోగపడతాయే తప్ప జనాల ప్రయోజనం కోసం కాదు..మరి ఆ దిశగా ప్రతీ ఒక్కరూ ఆలోచించాల్సిన సమయం ఇదే.

### కాంగ్రెస్ హైకమాండ్ విచారణ చేసేనా?

ఏది ఏమైనప్పటికీ జరుగుతున్న పరిణామాలు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని పూర్తిగా నాశనం చేసేవే.అసలు క్యాబినెట్ మంత్రుల మీదనే కథనాలు,ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో అప్రమత్తం కావాల్సిన అవసరం ఎంతైనా ఉంది.నిజానిజాల సంగతి తేల్చాల్చి.ఒకరిని దెబ్బతీయాడినికి ఇంకొకరు స్వంత పార్టీ నేతలే మీడియాల్లో కథనాలను ప్రసారం చేసేలా చేస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి.ఇదే పరిస్థితి ఇలా కొనసాగితే ఈ కార్పోరేట్ మీడియాలే చాలు కాంగ్రెస్ పార్టీని అడ్రస్ లేకుండా చేయడానికి.ఇప్పటికే ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలతో ప్రజల్లో చులకనభావం ఏర్పడుతోంది.స్వంత పార్టీ నేతలే పెదవి విరుస్తున్నారు.పైగా సీఎం రేవంత్ నోటి దురుసుతో అనవసర వివాదాలను కొనితేవడం పార్టీని చావు దెబ్బతీసేదే. స్వయంగా సీఎం రేవంత్ రెడ్డే టీఆర్ఎస్ గద్దెలు కూల్చండంటూ పక్క పార్టీ తెలుగుదేశం పార్టీకి సూచించడం వివాదంగా మారుతోంది.సీఎం హోదాలో ఉన్న వ్యక్తి ఇలాంటి ప్రకటనలు చేయవచ్చా? అనే చర్చ నడుస్తోంది.సీఎం రేవంత్ రెడ్డి మళ్ళీ ఆంధ్రా మూలాలున్న పార్టీలను తెలంగాణలో జీవం పోస్తున్నారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. తెలంగాణ వాదులు మండిపడుతున్నారు.ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీకి మళ్ళీ తెలంగాణ సెంటిమెంట్‌ని రగిలించే అవకాశాన్ని సీఎం రేవంత్ రెడ్డే స్వయంగా అందిస్తున్నారు.ఈ పరిస్థితులన్నీ బేరీజు వేస్తే వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ భారీ మూల్యం చెల్లించడానికి దారులు ఇప్పటినుంచే కొందరు వేస్తున్నారనే అనుమానాలు వస్తున్నాయి.ఎవరా? కొందరు? ఏంటా చరిత్ర అని పార్టీ అధిష్టానం ఆరా తీసి దిద్దుబాటు చర్యలకు ఉపక్రమించకపోతే కాంగ్రెస్ అడ్రస్ రాష్ట్రంలో గల్లంతే.అన్నీ అయిపోయాక అయ్యో అనుకుంటే ప్రయోజనం శూన్యమే.మరి ఈ విషయంలో అధిష్టానం ఎలా వ్యవహరిస్తుందో చూడాలి.

..............................

**మానసాని కృష్ణా రెడ్డి**
9618616110
8074124190

# మహిళలు ఆకాశమే హద్దుగా ఎదగాలి

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**వాస్తవం: వేములవాడ**

మహిళలు ఆకాశమే హద్దుగా ముందుకు వెళ్లాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పిలుపు ఇచ్చారు. ఇందిరా మహిళా శక్తి కింద జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ పరిధిలోని 1295 (ఎస్ హెచ్ జీ)లకు దాదాపు రూ.4 కోట్ల 64 లక్షల 68 వేల 771 రూపాయల చెక్కులను వేములవాడ పట్టణంలోని ఎస్ఆర్ఆర్ ఫంక్షన్ హాల్, సిరిసిల్ల పట్టణంలోని పద్మనాయక కళ్యాణ మండపంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలిసి సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ...ఇందిరా మహిళా శక్తి కింద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని వివరించారు. ఇప్పటి వరకు మూడు విడతల్లో ఎస్ హెచ్ జీలకు వడ్డీ రుణాలు పంపిణీ చేశామని తెలిపారు.జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ పరిధిలోని స్వయం సహాయక మహిళా సంఘాలకు మూడో విడత కింద మొత్తం 1295 (ఎస్ హెచ్ జీ)లకు దాదాపు రూ.4 కోట్ల 64 లక్షల 68 వేల 771 రూపాయల చెక్కులు అందించారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో 903 ఎస్ హెచ్ జీలకు రూ. 3 కోట్ల 18 లక్షల 49 వేల 135, వేములవాడ మున్సిపల్ పరిధిలో 392 ఎస్ హెచ్ జీలకు రూ. కోటి 46 లక్షల 19 వేల 636 రూపాయలు చెక్కులు అందించామని వెల్లడించారు. ఇందిరా మహిళా శక్తి కింద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని వివరించారు. మొత్తం మూడు విడతల్లో ఎస్ హెచ్ జీలకు వడ్డీ రుణాలు పంపిణీ చేశామని తెలిపారు.వేములవాడ పట్టణాన్ని టెంపుల్ సిటీగా అభివృద్ధి చేసే దిశగా ప్రణాళికా బద్ధమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వేములవాడలో వందల కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని వివరించారు. వేములవాడ పట్టణాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా, టెంపుల్ సిటీగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. శ్రీ రాజ రాజేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధి కోసం ఇప్పటికే 150 కోట్ల రూపాయలు మంజూరు చేశామని, పనులు జరుగుతున్నాయన్నారు.



అలాగే పట్టణంలో సుమారు 47 కోట్ల రూపాయలతో రోడ్డు వెడల్పు పనులు చేపట్టామని, 50 సంవత్సరాలుగా ఈ ప్రాంత ప్రజలు ఎదురుచూస్తున్న కీలకమైన అభివృద్ధి అని పేర్కొన్నారు. మహిళల ఆర్థిక ప్రగతితో దేశ, రాష్ట్ర ప్రగతి సాధ్యమనే ఉద్దేశ్యంతో ప్రతి ప్రభుత్వ పథకంలో వారిని భాగస్వామ్యులను రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ వివరించారు. ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ లు రాజు, స్వరూపారెడ్డి, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, మెప్మా ఏవో మీర్జా ఫసహత్ అలీ బేగ్, శేషాద్రి, తహసీల్దార్ విజయ ప్రకాశ్ రావు, తదితరులు పాల్గొన్నారు.








## అనారోగ్య బాధతో వ్యక్తి ఆత్మహత్య

**వాస్తవం : చందుర్తి**



చందుర్తి గ్రామానికి చెందిన ఏనుగుల రాజయ్య( 68) అనే వ్యక్తి పక్షవాతం వ్యాధితో బాధపడుచు వేములవాడ పట్టణంలో ప్రైవేట్ హాస్పిట్ ల్లో చికిత్స పొందుతూ మందులు వాడుచున్నా కూడా నయం కావడం లేదనే జీవితంపై విరక్తి చెంది తనకు తానుగా మనస్థాపానికి గురై సోమవారం పురు గుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు.మృతునికి భార్య ఏనుగుల దేవవ్వ దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్ల చందుర్తి ఎస్ఐ జిల్లెల్ల రమేష్ తెలిపారు. మృతదేహానికి పంచనామా అనంతరం పోస్టుమార్టం నిమిత్తం వేములవాడ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

